

# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV
STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా




సంపుటి - 06 | సంచిక 362 | ఎడిటర్ : బరిగెల శివ | శుక్రవారం 28, నవంబర్ 2025 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్


# రైతులను.. దెబ్బతీస్తున్న తుఫాన్లు !



## మరో తుఫాన్ 'ద్వితాహ్' దూసుకొస్తోంది ఎంతటి బీభత్సం సృష్టిస్తుందోనని రైతులకు బెంగ పుట్టుకొస్తోంది





డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్





**హైదరాబాద్, జై భీమ్ డెస్క్**

తుఫాన్లు వచ్చినప్పుడల్లా రైతన్నలు వణికిపోతున్నారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఒక్క రైతుకూ సక్రమంగా నష్టపరిహారం అందడం లేదు. అందుకే తుఫాను అనగానే కన్నీళ్లతో పాటు కంట నిదుర కూడా పోతోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఊకదంపుడు ఉపన్యాసాలతో రైతులను ముంచెత్తుతున్నాయి. కేంద్రం ఆలస్యంగా సర్వే బృందాలు పంపడం, వాటి లెక్కలు వేసి పంపే అరకొర సాయం ఎప్పుడో రైతుల ఖాతాల్లో పడుతుందో తెలియని దుస్థితి నెలకొని ఉంది. అందుకే ఇప్పుడు పంటలను త్వరగా నూరి అమ్ముకునే దుస్థితిలో రైతులు ఉన్నారు. తుఫాను రానున్న హెచ్చరికలతో ధాన్యం నూర్పిడి-అమ్మకాలు జోరుగా సాగుతున్నాయి. తీరప్రాంతం ప్రకృతి విపత్తులకు శాశ్వత కేంద్రంగా మారింది. రైతులు, వ్యవసాయ కార్మికులు, మత్స్యకారులతో పాటు వివిధ వృత్తులపై ఆధారపడే లక్షలాది మంది ప్రతి ఏటా ఏదో ఒక రూపంలో నష్టపోతూనే ఉన్నారు. భౌగోళిక పరిస్థితుల కారణంగా సహజ విపత్తుల కడలిలో మనుగడ సాగించక తప్పని స్థితి ఏర్పడింది.

**ప్రతి ఏడాది రాష్ట్రంపై తుఫాన్లు..** విరుచుకుపడుతున్నాయి. ఈ ఏడాది విరుచుకుపడిన 'మొంథా' తుఫాను కూడా తీరని నష్టాన్నే మిగిల్చింది. ఇప్పటికీ అనేక మందికి సరైన పరిహారం అందలేదు. ప్రభుత్వాలు ప్రకటించే సాయం అరకొరగానే ఉంటోంది. ఇటీవల నష్ట తీవ్రతను అంచనా వేయడానికి వచ్చిన కేంద్ర బృందానికి రైతులు ఇదే విషయాన్ని వివరించారు. తుఫాన్ల కారణంగా రాష్ట్రం తరచూ ప్రభావితమవుతోందని, ముందస్తు హెచ్చరికలు ఉన్నా నష్టాన్ని నివారించలేకపోతున్నామని సీఎం చంద్రబాబు కూడా కేంద్ర బృందానికి చెప్పారు. పెరిగిన సాంకేతికత కారణంగా ప్రాణ నష్టాన్ని గణనీయంగా తగ్గించగలిగినా పంట నష్టం, ఆస్తి నష్టాన్ని అదుపు చేయడం సాధ్యం కావడం లేదు. వాతావరణ మార్పుల వల్ల విపత్తుల తీరు కూడా మారింది. ఊహించని చోట, ఊహించని

- మిగతా 2లో..

# కుంభకోణానికి ఆస్కారమే లేదు 6

ఇండస్ట్రియల్ పాలసీపై దుష్ప్రచారం
పొల్యూషన్ ఫ్రీగా చేయడమే లక్ష్యం
మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి



# రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా డాక్యుమెంట్

భవిష్యత్ ప్రణాళికలు వివరించేలా ఉండాలి
2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రం
2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ
స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీలో కనిపించాలి
ఆర్థికాభివృద్ధిని మూడు రీజియన్లుగా విభజించాలి
సమ్మిట్‌కు ప్రధాని మోదీని ఆహ్వానిస్తున్నాం
తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025పై సీఎం
రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్‌పై సమీక్ష

2



# తీర్మాలయాపల్లి సర్పంచ్ ఎన్నికల్లో తొలి రోజు నామినేషన్ ప్రక్రియ ప్రారంభం

- రెండు నామినేషన్లు దాఖలు



**రాయపర్తి, నవంబర్27(జై భీమ్ న్యూస్):**

తీర్మాలయాపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నామినేషన్ ప్రక్రియ తొలి రోజునే హెూరాహెూరీగా సాగింది. సర్పంచ్ పదవికి ఇద్దరు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయడంతో గ్రామంలో రాజకీయ వాతావరణం చురుగ్గా మారింది. గురువారం మొదటి రోజు వశపాక నరసింహ, వశపాక ఎల్లయ్య రిటర్నింగ్ అధికారి సమక్షంలో తమ నామినేషన్ పత్రాలను అధికారికంగా సమర్పించారు. నామినేషన్ ప్రక్రియ పూర్తిగా శాంతియుతంగా, నియమ నిబంధనలకు అనుగుణంగా జరిగిందని అధికారులు తెలిపారు. గ్రామ ప్రజల సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముద్రబోయిన వెంకటేశ్వర్లు, గుడి రామచంద్రారెడ్డి, డాక్టర్ బరిగెల శివ, వశపాక సుధాకర్ తదితర నాయకులు, మద్దతుదారులు పాల్గొని అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి రాక్షస పాలన

చట్టాలను బేఖాతరు చేస్తున్న కాంగ్రెస్ నేతలు

బిఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్ ఆరోపణలు

2



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలి

### సర్పంచ్ ఎన్నికల ఫలితాలతో కాంగ్రెస్ దిమ్మతిరగాలి
### మాజీమంత్రి వేముల ప్రశాంతరెడ్డి పిలుపు

**నిజామాబాద్, నవంబర్27(జై భీమ్ న్యూస్):**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని మాజీమంత్రి, ఎమ్మెల్యే వేముల ప్రశాంతరెడ్డి పిలుపునిచ్చారు. అలాగే 29న నిర్వహించే దీక్షా దివస్' ను విజయవంతం చేయాలన్నారు. ఎన్నికల నిర్వహణ కోసం అధికార పార్టీ తంటాలు పడుతోందని, బీసీ రిజర్వేషన్లు ఇవ్వడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. 42 శాతం ఇస్తామని చెప్పిన కాంగ్రెస్ చివరికి పంచాయతీ ఎన్నికల్లో ఒక్క సీటు కూడా లేకుండా చేసిందని ధ్వజమెత్తారు. ఇది ముమ్మాటికీ బీసీలకు ద్రోహం చేయడమేనని దుయ్యబట్టారు. ఆరు గ్యారెంటీలను అమలుచేయలేక, ఎన్నికలకు వెళ్లే ధైర్యంలేక న్యాయస్థానం చెప్పేవరకు చేసుకుందని విమర్శించారు. అందుకే పార్టీ గుర్తులు లేని పంచాయతీ ఎన్నికలు నిర్వహిస్తోందని, ఎవరు గెలిచినా తమవాళ్లే అని చెప్పుకోవడం కోసం ఈ తతంగం చేస్తోందని ధ్వజమెత్తారు. ఉమ్మడి జిల్లాలో గులాబీ పార్టీకి మంచి పట్టుందని, స్థానిక ఎన్నికలతో పాటు మళ్లీ అసెంబ్లీ ఎన్నికలొచ్చినా గులాబీ జెండా ఎగరడం ఖాయమని తేల్చిచెప్పారు. 29న జరిగే దీక్షా దివస్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రెండేళ్లలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన మోసపు హామీలను అలాగే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ గత పదేండ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లి స్థానిక ఎన్నికల్లో ఓట్లను అభ్యర్థించాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు సాధ్యం కాని హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలు అమలు చేయక పోవడంతో ప్రజలు తీవ్ర ఆగ్రహంగా ఉన్నారన్నారు. రైతుల ధాన్యం కొనుగోలు చేయకుండా లారీకి 1.5 క్వింటాలు కోతలు పెట్టి వేధిస్తున్నారన్నారు. కేసీఆర్ 18 ఏండ్లు నిండిన ప్రతి మహిళకు బతుకమ్మ చీరెలను పంపిణీ చేశారని, రేపంత్ ప్రభుత్వం మాత్రం సంఘబంద సభ్యులకే చీరెలు పంపిణీ చేస్తుండడంతో హహిళలు గ్రామాల్లో నిలదీయాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం స్థానిక ఎన్నికలకు కాలయాపన చేయడంతో గ్రామాలు నిర్వీర్యం అయ్యాయన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల సర్వేలో బీఆర్ఎస్ పార్టీకే ప్రజలు మొగ్గు చూపుతున్నట్లు తేలిందన్నారు. పార్టీ శ్రేణులంతా ఐక్యమత్యంగా పనిచేసి బీఆర్ఎస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించు కోవాలని పేర్కొన్నారు.

# రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి రాక్షస పాలన

### చట్టాలను బేఖాతరు చేస్తున్న కాంగ్రెస్ నేతలు
### బిఆర్ఎస్ నేత ప్రవీణ్ కుమార్ ఆరోపణలు

**హైదరాబాద్,నవంబర్27(జై భీమ్ న్యూస్):**



రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి రాక్షస పాలన కొనసాగుతుందని, రాజ్యాంగాన్ని అవహేళన చేస్తూ చట్టంలోని నిబంధనలను బేఖాతరు చేసి కాంగ్రెస్ నేతలు దుశ్చర్యలకు పాల్పడుతున్నారని బీఆర్ఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్ తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రాష్ట్రంలో కొనసాగేది ప్రజా పాలన కాదని.. ప్రజా ప్రతీకార పాలన.. పోలీసు రాజ్యమని మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డి అనుచరులు మంత్రి సురేఖ ఓఎస్డీ సుమంత్ తో కలిసి దక్కన్ సిమెంట్ యజమానులను గన్నుతో బెదిరిస్తే వారిని కాపాడేందుకు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీపీకి లేఖ రాయగా రాత్రికి రాత్రే మంత్రి ఉత్తమ్, సీఎం రేవంత్‌లు టాస్క్‌ఫోర్స్ పోలీసులను మంత్రి సురేఖ ఇంటికి పంపించిన విషయం వాస్తవం కాదా ఆయన ప్రశ్నించారు. అయినప్పటికీ సుమంత్ ని అరెస్ట్ చేయలేదన్నారు. అలాంటప్పుడు చేయని నేరానికి అకారణంగా ఐదు రోజులు కర్ల రాజేశ్ పోలీసుల రిమాండ్‌లో ఉంటే ఈ నియోజకవర్గానికి బాధ్యత వహించే మంత్రి ఉత్తమ్ ఎందుకు లేఖ రాయలేదని ఆయన విమర్శించారు. ఆర్టికల్ 21 ప్రకారం రాజేశ్‌ని ఎందుకు కాపాడలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో పేదల జీవితాలు లాకప్‌లోనే తెల్లారుతున్నాయన్నారు. బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ పేరు చెప్పాలని రాజేశ్‌ను పోలీసులు చిత్రహింసలు పెట్టారని అందువల్లే ఆయన మృతి చెందారన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎత్తిపోతల పథకానికి రూ.5 కోట్ల ప్రాజెక్టును రాత్రికి రాత్రే రూ.50 కోట్లకు పెంచడం అవినీతి కాక మరేమిటన్నారు. ఏమాత్రం ప్రణాళిక లేకుండా కొడంగల్ నారాయణపేట ప్రాజెక్ట్‌కు రూ.4 వేల కోట్లు కేటాయించారని ఈ అంశంలో సీఎం రేవంత్ రెడ్డిని ఎందుకు అరెస్ట్ చేయలేదన్నారు. ఎస్ఎల్‌బీసీ దుర్ఘటనలో 8 మంది సజీవ సమాధి అయ్యారని, ఇందుకు మంత్రి ఉత్తమ్‌పై కేసు పెట్టలేదన్నారు. రాజేశ్‌కు నేర చరిత్ర లేదని అతనొక్కడే కుటుంబానికి ఆధారమని, త్వరలో ఇల్లు నిర్మాణం చేయిస్తానని తెలిపారు. కుమారుడి ఆరోగ్యం బాగాలేదని రాజేశ్ తల్లి ప్రైవేట్ దవాఖానకు తీసుకెళ్తానని పోలీసుల ఎదుట నెత్తి నోరు బాదుకున్నప్పటికీ పోలీసులు వినలేదని, నాణ్యమైన వైద్యం అందించకుండా చంపారని తీవ్రస్థాయిలో విమర్శించారు. ఆయనను అప్రూవర్‌గా తీసుకుని కేసును విచారించాల్సింది పోయి ఏకంగా చంపేశారని ఆవేదన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ రాజ్యాంగాన్ని చేతిలో పట్టుకుని జీవించే హక్కును కాపాడుతానని చెబుతుంటే సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు ప్రతిరోజు ప్రజా పాలన ఇందిరమ్మ పాలన అంటూ పేదలను చంపుతున్నారని, జీవించే హక్కును కాలరాస్తున్నారని మండిపడ్డారు. చేవెళ్ల సాక్షిగా దళితులను బాగా చూసుకుంటామని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేతో వాగ్దానం చేయించి ఈరోజు ప్రాణాలు తీస్తున్నారన్నారు. ,292 ఎకరాల భూమిని ఆగమేఘాల మీద పాలసీ పేరుతో రూ.5 లక్షల కోట్ల కుంభకోణం చేసి ఆ భూమిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంబంధికులకు కట్టబెట్టారన్నారు. కావాలనే రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీకి చెందిన పేద వర్గాల అధికారులను ఏసీబీ అధికారులు అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేస్తున్నారని పేర్కొన్నారు. బడుగు వర్గాల అధికారులపై ఏసీబీ అధికారులు అక్రమ కేసులు బనాయిస్తుంటే ఆ సామాజిక వర్గాలకు చెందిన మంత్రులు అడ్లూరి భట్టి, వివేక్, రాజనర్సింహ ఏం చేస్తున్నారని దుయ్యబట్టారు.

# రైతులను దెబ్బతీస్తున్న తుఫాన్లు!

మొదటి పేజీ తరువాయి



విధంగా గంటల తరబడి కుండపోతగా వర్షాలు, వాగులు-వంకలు పొంగి అనూహ్య వరదలు, విపరీతమైన వేగంతో గాలులు వంటి వైపరీత్యాలు సాధారణమవుతున్నాయి. దీంతో నష్టం భారీ స్థాయిలో పెరుగుతోంది.

ఈ క్లిష్ట పరిస్థితుల్లో ఆదుకోవాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపై ఉంది. మొంథా తుఫాను ప్రభావం చాలా తీవ్రంగా ఉంది. ప్రభుత్వ లెక్కల ప్రకారమే 443 మండలాల్లోని 3,109 గ్రామాలు తుఫాను బారిన పడ్డాయి. దాదాపు 10 లక్షల మంది ప్రజలు తీవ్రంగా ప్రభావితమయ్యారు. 1.11 లక్షల మంది నిరాశ్రయులయ్యారు. 1.61 లక్షల హెక్టార్లలో పంటలు నీట మునిగాయి. 3.27 లక్షల మంది రైతులు నష్టపోయారు. ప్రభుత్వ ఆస్తులకూ భారీ నష్టం జరిగింది.

అయినా ఈ లెక్కలపైనే భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మొంథా తుఫాను కారణంగా రాష్ట్రంలో 6,384 కోట్ల రూపాయల నష్టం జరిగినట్లు రాష్ట్ర ప్రభుత్వం అంచనా వేసింది. వ్యవసాయం, మత్స్య, చేనేత, పశుసంవర్ధక రంగాలతో పాటు విద్యుత్, రోడ్లు, ఇళ్లు, విద్యా సంస్థలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. తక్షణ సాయంగా 2,622 కోట్ల రూపాయలు, సముద్ర కోత నివారణ పనులకు ఉప్పాడ (రూ.323 కోట్లు), విశాఖ సమీప ప్రాంతాలు (రూ.203 కోట్లు), శ్రీకాకుళం (రూ.98 కోట్లు) మంజూరు చేయాలని రాష్ట్రం కేంద్రాన్ని కోరింది.

పంట బీమా లేకపోవడంతో నష్టాన్ని ఉద్దేశపూర్వకంగానే తగ్గించి చూపుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఎన్యూమరేషన్ సమయంలో తమను విస్మరిస్తున్నారని కౌలు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ అంశాలను పరిగణనలోకి తీసుకుంటే నష్ట తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉంది.

గతంతో పోలిస్తే కేంద్ర బృందం త్వరగా వచ్చి అంచనాలు వేసినా డబ్బు రూపంలోకి వచ్చేది ఎప్పుడో చెప్పలేం. కష్టకాలంలో రాష్ట్రాన్ని ఆదుకోవాలన్న చిత్తశుద్ధి కేంద్రానికి ఉండాలి. విపత్తు సమయంలో నష్టపోయిన రైతులకు తక్షణ సాయం అందే వ్యవస్థ రావాలి. అత్యవసర సాయం కింద ఎంతో కొంత నిధులు వెంటనే ఇచ్చేలా ఏర్పాటు చేయాలి.

హుద్‌హుద్ తుఫాను సందర్భంలో కేంద్రం చూపిన నిర్లక్ష్యాన్ని రాష్ట్ర ప్రజలు మరచిపోలేదు. అటువంటి పరిస్థితి పునరావృతం కాకుండా కేంద్రం చూసుకోవాలి. అదే సమయంలో రైతులు, కౌలు రైతులతో పాటు నష్టపోయిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వానిది. అవసరమైతే కేంద్రంపై ఒత్తిడి తెచ్చేలా సిద్ధపడాలి. ప్రత్యేక విపత్తు నిధి ఏర్పాటుకు కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి, తుఫాను సమయంలో నష్టపోయిన రైతులను, ప్రజలను వెంటనే ఆదుకునే వీలు కల్పించాలి.

# రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా డాక్యుమెంట్

### భవిష్యత్ ప్రణాళికలు వివరించేలా ఉండాలి
### 2034 నాటికి ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా రాష్ట్రం
### 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ
### స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీలో కనిపించాలి
### ఆర్థికాభివృద్ధిని మూడు రీజియన్లుగా విభజించాలి
### సమ్మిట్‌కు ప్రధాని మోదీని ఆహ్వానిస్తున్నాం
### తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025పై సీఎం
### రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్‌పై సమీక్ష

**హైదరాబాద్,నవంబర్27(జై భీమ్ న్యూస్):**

పాలసీ డాక్యుమెంట్‌పై సీఎం రేవంత్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా.. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ ఉండాలని సూచించారు. తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025పై సీఎం రేవంత్ రెడ్డి గురువారం సమీక్ష నిర్వహించారు. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్‌పై ఈ భేటీలో చర్చించారు. 2034 నాటికి ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దేలా స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీలో ఉండాలని స్పష్టం చేశారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధిని మూడు రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ పాలసీ, భవిష్యత్ ప్రణాళికలు వివరించేలా పాలసీ డాక్యుమెంట్ ఉండాలని అధికారులకు సూచించారు.కాగా డిసెంబర్ 8,9 తేదీల్లో ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించనున్నట్లు సీఎం రేవంత్ ఇప్పటికే వెల్లడించారు. కేంద్ర మంత్రులతో పాటు సమ్మిట్‌కు ఆహ్వానించాల్సిన దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, ప్రముఖుల జాబితా ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు. పెట్టుబడులకు సంబంధించిన ఒప్పందాలు చేసుకునే సమయంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఈ సమ్మిట్‌లో సంక్షేమం, వైద్యం, పరిశ్రమలు, మౌలిక సదుపాయాలు తదితర విభాగాల స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని అన్నారు. ప్లీనరీలో విభాగాల వారీగా వివిధ అంశాలపై మాట్లాడేందుకు వక్తలకు సంబంధించిన పక్కా ప్రణాళికను సిద్ధం చేయాలని అన్నారు. ప్రతి ఈవెంట్ బాధ్యతను ఒక్కో సీనియర్ ఐఏఎస్ అధికారికి అప్పగించాలని ముఖ్యమంత్రి సూచించారు. తెలంగాణ బ్రాండ్ ఇమేజ్ పెంచేలా డ్రోన్ షో, సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయాలని అన్నారు. నెలాఖరులోగా గ్లోబల్ సమ్మిట్‌కు సంబంధించిన డిజైన్లన్నీ పూర్తి చేయాలని ఆదేశించారు. ఇప్పటి వరకు 2,600 మందిని సమ్మిట్‌కు ఆహ్వానించినట్లు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. స్టాల్స్ ఏర్పాటుకు సంబంధించిన డిజైన్లను ముఖ్యమంత్రికి తెలియజేశారు.

# ఎట్టకేలకు హిట్ కొట్టిన రామ్ పోతినేని

రామ్ పోతినేని నటిస్తున్న లేటెస్ట్ మూవీ ఆంధ్రకింగ్ తాలూకా.. ఈ సినిమా భారీ అంచనాల మధ్య నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చేసింది. మిస్ శెట్టి మిస్టర్ పొలిశెట్టి సినిమాతో బ్లాక్ బస్టర్ అందుకున్న డైరెక్టర్ పి. మహేశ్ బాబు ఈ సినిమాను తెరకెక్కించాడు. కన్నడ సూపర్ స్టార్ ఉపేంద్ర ఈ సినిమాలో ఓ కీలక పాత్రలో నటించాడు. అలాగే రావు రమేష్, మురళీ శర్మ, రాజీవ్ కనకాలు, తులసి, సింధు తులానీ, రాహుల్ రామకృష్ణ, సత్య, వీటీవీ గణేష్ తదితరులు ప్రధాన పాత్రలు పోషించారు. మైత్రి మూవీ మేకర్స్ బ్యానర్‌లో నవీన్ యెర్నేని, వై రవిశంకర్ భారీ బడ్జెట్ తో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా ఈ సినిమాను నిర్మించారు. ఇక ఈ సినిమా నేడు ప్రేక్షకుల ముందుకు రావడంతో ప్రీమియర్స్ చూసిన ప్రేక్షకులు సినిమా పై తమ అభిప్రాయాన్ని సోషల్ మీడియా వేదికగా పంచుకుంటున్నారు. ఇక సినిమా బాగుందని.. చాలా కాలం తర్వాత రామ్ మంచి కథతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు అంటున్నారు. రామ్ నటన సినిమాకే హైలైట్ అని కొందరు కామెంట్స్ చేస్తున్నారు. అలాగే ఎట్టకేలకు రామ్ హిట్ కొట్టాడు అంటూ కామెంట్స్ చేస్తున్నారు కొందరు ప్రేక్షకులు. మొత్తానికి ఆంధ్ర కింగ్ తాలూకా సినిమాతో మళ్లీ హిట్ ట్రాక్ లోకి వచ్చాడు రామ్ పోతినేని.



# పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని, ఝాన్సీరెడ్డిని కలిసి సన్మానించిన ? జై భీమ్ సంస్థల చైర్మన్ డాక్టర్ బరిగెల శివ

**పాలకుర్తి (జై భీమ్ న్యూస్)**



పాలకుర్తి నియోజకవర్గంలో రాజకీయ పరిణామాలు వేగంగా మారుతున్న తరుణంలో,జై భీమ్ సంస్థల వ్యవస్థాపకులు & చైర్మన్ డాక్టర్ బరిగెల శివ పాలకుర్తి శాసనసభ్యురాలు మరియు కాంగ్రెస్ పార్టీ ఇన్‌ఛార్జి యశస్విని రెడ్డి (ఝాన్సీ రెడ్డి) గారిని మర్యాదపూర్వకంగా కలిసి అభినందించిన విషయం ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ఈ సమావేశంలో పాలకుర్తి అభివృద్ధి,గ్రామస్థాయిలో అమలు అవుతున్న ప్రభుత్వ పథకాలు, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల హక్కులు మరియు ప్రజా సమస్యల పరిష్కారంపై ఇద్దరూ విస్తృతంగా చర్చించారు. ఈ సందర్శన సందర్భంగా డాక్టర్ బరిగెల శివ మహాత్మ జ్యోతిరావు పూలే చిత్రపటంతో పాటు చీరు సన్మానం చేసి యశస్విని రెడ్డి,ఝాన్సీరెడ్డి గారిని ఘనంగా సత్కరించారు. ఎమ్మెల్యే యశస్విని రెడ్డి డాక్టర్ బరిగెల శివ గారి శుభాకాంక్షలకు తెలియజేస్తూ పాలకుర్తి అభివృద్ధి కోసం ప్రభుత్వం కట్టుబడి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు, కార్యకర్తలు మరియు జై భీమ్ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉప్మా తినడం లేదా.. అయితే ఈ విషయాలు తెలుసుకోండి..!!

ఉప్మా అంటే చాలామంది ఎక్కువగా తినడానికి మక్కువ చూపించరు. అంతేకాకుండా ఇది ఒక డైట్ ఫుడ్ బ్రేక్ ఫాస్ట్ లలో చాలా సులువుగా చేసుకునేటువంటి టిఫన్లలో ఇది కూడా ఒకటి..అతి తక్కువ సమయంలోనే దీనిని తయారు చేయడం.. ముఖ్యంగా ఉదయం పూట అల్పాహారంగా తీసుకుంటూ ఉంటారు. కానీ ఇంట్లో తయారు చేసే ఉప్మాలో మాత్రం తినరు అలాగే హెూటల్స్ లో ఇతరత్రా వాటిలో దొరికేటువంటి టిఫన్లను ఎక్కువగా తింటూ ఉంటారు. అయితే ఉప్మా తినడం వల్ల కలిగే పలు రకాల ప్రయోజనాలను తెలుసుకుందాం. అయితే ఉప్మాన తినడం వల్ల ఎముకలు చాలా దృఢంగా తయారవుతాయి.. గుండె మరియు ఊపిరితిత్తులు ఆరోగ్యంగా ఉండడానికి చాలా ఉపయోగపడుతుంది. ఉప్మాలో ప్రోటీన్స్ కూడా చాలా ఎక్కువగానే లభిస్తాయి.. దీని అతి తక్కువ నూనెతో తయారు చేయడం వల్ల ఆరోగ్యానికి సైతం హాని కలగకుండా ఉంటుందట. ఈ ఉప్మాలో శనగపప్పు, పెసరపప్పు ,పల్లీలు వంటివి వేసుకొని తినడం వల్ల ఆరోగ్యానికి చాలా మేలు కలిగిస్తుంది.. వాతావరణం చల్లగా ఉన్న సమయంలో జరుగు జరం నుంచి ఉపశమనం పొందడానికి ఉప్మా అని చాలామంది సజెషన్ ఇస్తూ ఉంటారు. ఒక్కో ప్రాంతంలో ఒక్క విధంగా ఉపమాన సైత తయారు చేస్తూ ఉంటారు తెలుగు రాష్ట్రాలలో అయితే ఎక్కువగా క్యారెట్ బీన్స్ బటాని తదితర కూరగాయలను సైతం ఎక్కువగా వేసుకొని చేస్తూ ఉంటారు.అందుచేతనే ఉప్మా తినడం వల్ల శరీరానికి అవసరమైనటువంటి పోషకాలు కూడా చాలా పుష్కలంగా లభించడమే కాకుండా సులువుగా జీర్ణక్రియ మెరుగుపడుతుందట. అలాగే బరువు తగ్గడంలో కూడా ఉప్మా చాలా సహాయపడుతుందని నిపుణులు తెలుపుతున్నారు. ఈ రకంగా అయినా సరే ఆరోగ్యానికి మేలు చేస్తుంది ఉప్మా అందుకే వారంలో కనీసం ఒక్కసారైనా సరే వీటిని చేసుకునే తినడం మంచిదని వైద్యుల సైతం తెలియజేస్తూ ఉన్నారు. మరి ఎవరైతే ఉప్మా తినకుండా ఉన్నారా వారు ఈ విషయం తెలుసుకొని తింటే ఆరోగ్యానికి మంచిది.

# నామినేషన్ల ప్రక్రియను సజావుగా నిర్వహించాలి : జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్





**హనుమకొండ, నవంబరు 27 (జై భీమ్ న్యూస్):**

గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల నామినేషన్ల స్వీకరణను ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అధికారులకు ఆదేశించారు. గురువారం ఎల్కతుర్తి మండలంలోని ఎల్కతుర్తి, దామెర, గోపాలపురం క్లస్టర్ గ్రామ పంచాయతీ కార్యాలయాలను ఆమె ప్రత్యక్షంగా సందర్శించి ఏర్పాట్లను సమీక్షించారు. ఎల్కతుర్తి క్లస్టర్‌లో ఎల్కతుర్తి, బావుపేట, ఆరెపల్లిబీ దామెర క్లస్టర్‌లో దామెర, చింతలపల్లి, ఇందిరానగర్‌బీ గోపాలపురం క్లస్టర్‌లో గోపాలపురం, కోతుల నడుమ, శాంతినగర్, వల్బాపురం గ్రామాల సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్లు స్వీకరించే కేంద్రాల్లో ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్కులు, ఓటర్ల జాబితాలు, ఎన్నికల నోటీసులను కలెక్టర్ పరిశీలించారు. అభ్యర్థులు సమర్పించే నామినేషన్ పత్రాలను ఖచ్చితంగా తనిఖీ చేసి తప్పులు లేని విధంగా ప్రాసెస్ చేయాలని సూచించారు.

ఎన్నికల షెడ్యూల్

నామినేషన్ల స్వీకరణ: నవంబరు 27–29

స్క్రూటినీ: నవంబరు 30

నామినేషన్ ఉపసంహరణ: ఆఖరి తేదీ: డిసెంబర్ 3

పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితా: డిసెంబర్ 3

పోల్లింగ్: డిసెంబర్ 11 (ఉదయం 7 - మధ్యాహ్నం 1 గంట)

కౌంటింగ్: డిసెంబర్ 11 (మధ్యాహ్నం 2 గంటల నుంచి)

**జిల్లాలో ఎన్నికల ఏర్పాట్లు పూర్తయ్యాయి : కలెక్టర్**

గోపాలపురం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద మీడియాతో మాట్లాడిన కలెక్టర్ స్నేహ శబరీష్, హనుమకొండ జిల్లాలో మొదటి విడతగా భీమదేవరపల్లి, ఎల్కతుర్తి, కమలాపూర్ మండలాల్లో సర్పంచ్, వార్డు ఎన్నికలు జరుగుతున్నాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 210 గ్రామ పంచాయతీలు, 1,986 వార్డు స్థానాలకు మూడు విడతల్లో ఎన్నికలు నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. మొదటి విడతలో 24 క్లస్టర్లు, మొత్తం 74 క్లస్టర్లు ఏర్పాటు చేశామని వివరించారు. 52 సమస్యాత్మక గ్రామ పంచాయతీల్లో అదనపు బందోబస్తు, మైక్రో అబ్జర్వర్ల నియమకం ఉంటుందని చెప్పారు. ఎన్నికల రోజునే సర్పంచ్, వార్డు మెంబర్ ఓట్ల లెక్కింపు జరిపి ఫలితాలు ప్రకటిస్తామని, ఉప సర్పంచ్ ఎన్నిక మరుసటి రోజు నిర్వహిస్తామని వెల్లడించారు.

## పంచాయతీ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలి : డీజీపీ బి. శివధర్ రెడ్డి



**హైదరాబాద్, నవంబరు 28 (జై భీమ్ న్యూస్ / కొత్త స్వరం):**

రాష్ట్రంలో జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని స్థాయిల పోలీసు అధికారులు కృషి చేయాలని రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ బి. శివధర్ రెడ్డి ఆదేశించారు. గురువారం రాష్ట్రవ్యాప్తంగా పోలీసు కమిషనర్లు, జిల్లా ఎస్పీలు, స్టేషన్ హౌస్ ఆఫీసర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన డీజీపీ, గ్రామీణ ప్రాంతాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోవాలని, ఆరోపణలకు తావు లేకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిపించాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో శాంతి భద్రతల అదనపు డీజీపీ మహేష్ ఎం. భగవత్, మల్టీజోన్–2 అదనపు డీజీపీ డి.ఎస్. చౌహాన్, మల్టీజోన్–1 ఐజీపీ చంద్రశేఖర్ రెడ్డి, ఏఐజీ రమణకుమార్, లీగల్ అడ్వైజర్ ఇ. రాములు తదితరులు పాల్గొన్నారు.

## వరంగల్ జిల్లాలో మీడియా సెంటర్, ఎంసీఎంసీ సెల్ ప్రారంభం




**వరంగల్, నవంబరు 28 (జై భీమ్ న్యూస్ / కొత్త స్వరం):**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లా కార్యాలయ ప్రాంగణంలోని డీపీఆర్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సెంటర్, మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసీఎంసీ)ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ డాక్టర్ సత్య శారదా గురువారం ప్రారంభించారు. మీడియాకు అందుబాటులో ఉన్న సదుపాయాలు, ఎంసీఎంసీ విధుల నిర్వహణ ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించారు. ఎన్నికల సంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియాకు అందించాలని సూచించారు. చెల్లింపు వార్తలను గుర్తించి, ప్రచార ప్రకటనలకు సకాలంలో అనుమతులు మంజూరు చేయాలని, సోషల్ మీడియా పోస్టులను గమనిస్తూ నియమావళి ఉల్లంఘనలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించేందుకు మీడియా సహకారం అవసరమని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ సంధ్యారాణి, జెడ్పీ సీఈఓ రామిరెడ్డి, డీపీవో కల్పన, డీపీఆర్ఓ ఆయుబ్ అలీ, పీడీ హౌసింగ్ గణపతి, ఆదానవు పీఆర్ఓ ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధ సమాజాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దుకుందాం

డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ ప్రకాశ్






**వరంగల్, నవంబరు 27 (జై భీమ్ న్యూస్):**

వృద్ధుల మానసిక ఆరోగ్యంపై అవగాహన పెంచేందుకు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో గురువారం ప్రత్యేక వర్క్‌షాప్ నిర్వహించారు. "వృద్ధుల మానసిక ఆరోగ్యంపై జాగ్రత్తలు" అనే అంశంపై జరిగిన ఈ కార్యక్రమాన్ని సీనియర్ సిటిజన్ అసోసియేషన్ వరంగల్, హెల్ప్ ఏజ్ ఇండియా హైదరాబాద్ సంయుక్తంగా ఏర్పాటు చేశాయి. జిల్లా డిప్యూటీ వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ప్రకాశ్ మాట్లాడుతూ ం వృద్ధుల్లో కనిపించే మానసిక వ్యాధులను క్షేత్రస్థాయి ఆరోగ్య కార్యకర్తలు సమయానికి గుర్తించి, అవసరమైన మందులు, జాగ్రత్తలు, నిరంతర పర్యవేక్షణతో ఆరోగ్యంగా ఉంచాలని సూచించారు. "వృద్ధ సమాజాన్ని ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దుకుందాం" అని పిలుపునిచ్చారు. ప్రముఖ మానసిక వైద్య నిపుణుడు డాక్టర్ శ్రీధర్ రాజు డిప్రెషన్, డిమెన్షియా సమస్యలపై వివరంగా శిక్షణ ఇచ్చారు. డిప్యూటీ డీఎంవో అనిల్ కుమార్ ఈదురు, హెల్ప్ ఏజ్ ఇండియా కో-ఆర్డినేటర్ రమేష్ కూడా మాట్లాడారు. సీనియర్ సిటిజన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కోన్‌రెడ్డి మల్లారెడ్డి అధ్యక్షత వహించగా, ఆశా కార్యకర్తలు, పల్లె దవాఖాన వైద్యులు సహా 40 మందికి పైగా పాల్గొన్నారు.

## మాక్ అసెంబ్లీతో కనువిప్పు కావాలి

అమరావతి,నవంబర్27(జై భీమ్ న్యూస్): విద్యార్థుల మాక్ అసెంబ్లీ జగన్‌కు కనువిప్పు కావాలని మాజీ స్పీకర్, టిడిపి నేత యనమల రామకృష్ణుడు అన్నారు. సభలో ప్రతిపక్షం ఎలా వ్యవహరించిందో చూసైనా వైకాపా అధినేత జగన్ నేర్చుకోవాలని యనమల రామకృష్ణుడు హితవు పలికారు. చిన్న పిల్లలైనా ఎలాంటి తాత్కాలిక, శాశ్వత బహిష్కరణలకు తావివ్వకుండా, ప్రజా సమస్యలను సభలోనే ప్రస్తావిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించారని గుర్తుచేశారు. కనీసం ఇప్పటికైనా జగన్ అసెంబ్లీకి హాజరై ప్రజా సమస్యలపై చర్చించాలన్నారు. సభ వెలుపల మాట్లాడటం కంటే, ప్రజాప్రతినిధిగా సభలో హాజరై చర్చించడం ముఖ్యమని ఇప్పటికైనా తెలుసుకోవాలని సూచించారు. లేదంటే త్వరలోనే అర్హత కోల్పోయే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. బుధవారం అమరావతిలో నిర్వహించిన మాక్ అసెంబ్లీలో విద్యార్థులే ప్రజాప్రతినిధులుగా వ్యవహరించి సభ నడిపిన విషయం తెలిసిందే.

## పురుషులు కుటుంబ నియంత్రణలో ముందుండాలి డీఎంహెచ్ఓ డాక్టర్ ఏ. అప్పయ్య



**హనుమకొండ, నవంబరు 27 (జై భీమ్ న్యూస్):**

శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులను అవలంభించడంలో పురుషులు ముందుండాలని హనుమకొండ జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ ఏ. అప్పయ్య సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న వాసెక్టమీ పక్షోత్సవాల్లో భాగంగా నవంబరు 21 నుంచి డిసెంబరు 4 వరకు పురుషులకు కోత%–%కుట్లులు లేని ఎన్‌ఎస్‌వి శస్త్రచికిత్సపై అవగాహన కల్పిస్తూ ప్రత్యేక కుటుంబ నియంత్రణ శిబిరాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హాసన్‌పర్తి ఉన్నత శ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం నిర్వహించిన ఎన్‌ఎస్‌వి క్యాంపులో 21 మంది పురుషులకు శస్త్రచికిత్సలు విజయవంతంగా పూర్తయినట్లు డాక్టర్ అప్పయ్య పేర్కొన్నారు. అదేవిధంగా అంతరా ఇంజెక్షన్, కాపర్–టీ, నోటి మాత్రలు, నిరోధ్ వంటి తాత్కాలిక పద్ధతులపైనా అర్హులైన దంపతులకు విస్తృత అవగాహన కల్పిస్తున్నట్లు వెల్లడించారు. వంగర, ధర్మసాగర్ పీహెచ్‌సీల్లో త్వరలో ఎన్‌ఎస్‌వి శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. క్యాంపులో ఎన్‌ఎస్‌వి సర్జన్ డాక్టర్ శ్రీకృష్ణారావు శస్త్రచికిత్సలు చేపట్టారు. మాతా%–%శిశు సంక్షేమ అధికారిణి డాక్టర్ మంజుల, డాక్టర్ కృతికా రెడ్డి, డాక్టర్ సురేష్, స్టాటిస్టికల్ అధికారి జీ. ప్రసన్నకుమార్, సీహెచ్ఓ టీ. మాధవ్ రెడ్డి, పి. సూపర్‌వైజర్లు సంతోష్, ఇంద్రారెడ్డి, నర్స్ విజయకుమారి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## నామినేషన్ల స్వీకరణ కేంద్రాన్ని సందర్శించిన వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

**ఎల్కతుర్తి, నవంబరు 27 (జై భీమ్ న్యూస్):**



గ్రామ పంచాయతీ ఎన్నికల తొలి దశ నామినేషన్ల స్వీకరణ గురువారం ప్రారంభమవడంతో వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ ఎల్కతుర్తి మండలం కేశవపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రాన్ని సందర్శించారు. నామినేషన్ ప్రక్రియ ఎలాంటి అంతరాయం లేకుండా సాఫీగా జరిగేలా చేపట్టిన పోలీసు బందోబస్తు ఏర్పాట్లను సీపీ ప్రత్యక్షంగా పరిశీలించారు. అధికారులతో మాట్లాడుతూ భద్రతా చర్యలు, క్రమశిక్షణ, ప్రజల రాకపోకల నియంత్రణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. అభ్యర్థులు, రెవెన్యూ%–%పోలీసు సిబ్బంది తప్పనిసరిగా పాటించాల్సిన ఎన్నికల నిబంధనలు, చట్టపరమైన మార్గదర్శకాలపై సూచనలు చేశారు. నామినేషన్ కేంద్రాల్లో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పగలు%–%రాత్రి షిఫ్టుల్లో కట్టుదిట్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. సీపీతో పాటు వెస్ట్ సెంట్రల్ జోన్ డీసీపీ కవిత, కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, ఎల్కతుర్తి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పులి రమేష్, ఎస్ఐ ప్రవీణ్‌కుమార్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## ఐదు నెలల నవవధువు ఆత్మహత్య

వంట సరిగా చేయట్లేదని భార్యను పుట్టింట్లో వదిలేసిన భర్త

"నువ్వు నాకు అక్కర్లేదు.. అక్కడే చావు" అంటూ దూషించడంతో మనస్తాపం

**వికారాబాద్ జిల్లా, నవంబరు 27 (జై భీమ్ న్యూస్):**



వికారాబాద్ జిల్లా పరిగి మండలం మల్లెమోనిగూడెం గ్రామానికి చెందిన శివలింగంతో ఐదు నెలల క్రితం వివాహమైన ధరూరు మండలం గడ్డమీద గంగారం గ్రామానికి చెందిన శిరీష (21) ఆత్మహత్య చేసుకుంది. వంట సరిగా చేయట్లేదని, చదువు తక్కువ అని భర్త తరచూ వేధించడం, ఇటీవల పుట్టింట్లో వదిలేసి తర్వాత ఫోన్‌లో "నువ్వు నాకు అక్కర్లేదు అక్కడే చావు" అంటూ దూషించడంతో తీవ్ర మనస్తాపానికి గురైన శిరీష ఉరివేసుకుని ప్రాణాలు తీసుకుంది. తమ కూతురు మరణానికి అల్లుడే కారణమని, కఠిన చర్యలు తీసుకోవాలని శిరీష తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

## ప్రతి ఓటరూ 'టె-పోల్' యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకోవాలి

ములుగు కలెక్టర్ దివాకర్ టి.ఎస్

**ములుగు, నవంబరు 27 (జై భీమ్ న్యూస్):**

గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఓటర్లకు ఎన్నికల సమాచారాన్ని సులభంగా అందించేందుకు రూపొందించిన 'టె-పోల్' మొబైల్ యాప్ గూగుల్ ప్లే స్టోర్‌లో అందుబాటులో ఉందని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. తెలిపారు. గురువారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ యాప్ ద్వారా పోలింగ్ కేంద్ర వివరాలు, ఓటర్ స్లిప్ నమోదు సమాచారం వంటివి సులభంగా తెలుసుకోవచ్చని, అందరూ తప్పనిసరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని సూచించారు. ప్రలోభాలకు గురికాకుండా స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. డౌన్‌లోడ్ లింక్: https://play.google.com/store/apps/details idRcom.cgg.gov.in.te_poll_telugu

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీలకు 2024 జనాభా నిష్పత్తి ప్రకారం రిజర్వేషన్లు కల్పించాలి : కెవిపిఎస్

**హన్మకొండ, నవంబర్ 27 (జై భీమ్ న్యూస్)**

రాబోయే గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎస్సీ, ఎస్టీ సముదాయాల పెరిగిన జనాభాను ప్రతిబింబించేలా 2024 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు కేటాయించాలని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) జిల్లా ప్రధాన కార్యదర్శి మంద సంపత్ డిమాండ్ చేశారు. ఈక్రమంలో కెవిపిఎస్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ వెంకట్ రెడ్డికి వినతి పత్రాన్ని బుధవారం సుబేదారిలోని కలెక్టరేట్ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా మంద సంపత్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఎస్సీలకు ఇప్పటికీ 2011 జనాభా లెక్కలను ఆధారంగా తీసుకుని రిజర్వేషన్లు కేటాయిస్తున్నారు. 2011 నుండి 2025 వరకు ఎస్సీ%-%ఎస్టీ జనాభా విపరీతంగా పెరిగింది. వేలాది మంది యువత కొత్తగా ఓటర్లుగా నమోదయ్యారు. కాబట్టి రిజర్వేషన్లు 2024 జనాభా నిష్పత్తికి అనుగుణంగా ఇవ్వాలి అని అన్నారు. అయితే ఇదే సమయంలో బీసీలకు 2024 జనాభా లెక్కల ప్రకారమే రిజర్వేషన్లు కేటాయిస్తూ, ఎస్సీ%-%ఎస్టీలకు మాత్రం పాత 2011 లెక్కలను వర్తింపజేయడం



స్పష్టమైన వివక్ష, రాజ్యాంగ స్ఫూర్తికి వ్యతిరేకమని ఆయన తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. మంద సంపత్ మరింతగా మాట్లాడుతూ, "ప్రైవేటీకరణ విధానాల వలన విద్య, ఉద్యోగ రంగాల్లో ఇప్పటికే ఎస్సీ%-%ఎస్టీలు అనేక అవకాశాలను కోల్పోతున్నారు. ఇప్పుడు పాత జనాభా లెక్కల ఆధారంగా రిజర్వేషన్లు ఇస్తే రాజకీయ ప్రాతినిధ్యంలో కూడా వారు తీవ్రంగా వెనుకబడిపోతారు. రాజ్యాంగం స్పష్టంగా వారి ప్రస్తుత జనాభా నిష్పత్తిని అనుసరించడాన్ని చెప్పింది. కాబట్టి ప్రభుత్వం వెంటనే ఈ అన్యాయం సరిచేసి 2024 లెక్కల ప్రకారం రిజర్వేషన్లు ప్రకటించాలి" అని డిమాండ్ చేశారు. అలాగే, ఈ అన్యాయం కొనసాగితే కెవిపిఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరాటాలు చేపడతాం అని ఆయన హెచ్చరించారు. వినతి పత్రం సమర్పణలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు ఓరుగంటి సాంబయ్య, నాయకులు దూడపాక రాజేందర్, ఇస్లావత్ రవీందర్, మంద మల్లేశం, మంద కుమార్, మంద రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## వివేకానంద, నేతాజీ జయంతి ఉత్సవాల ప్రచార పోస్టర్ ఆవిష్కరణ



**హనుమకొండ, నవంబరు 27 (జై భీమ్ న్యూస్):**

తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో జనవరి 25న జరగనున్న స్వామి వివేకానంద, నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి ఉత్సవాల ప్రచార పోస్టర్‌ను కాకతీయ విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యులు, సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య బి. సురేష్ లాల్ గురువారం ఆవిష్కరించారు. విశ్వవిద్యాలయం అర్థశాస్త్ర విభాగంలో నిర్వహించిన కార్యక్రమంలో సంస్థ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్ పాల్గొన్నారు. ఆచార్య సురేష్ లాల్ మాట్లాడుతూ మహనీయుల జయంతులను జరుపుకోవాలనే సంకల్పం ప్రశంసనీయమని, తెలుగు వెలుగు సాహితీ వేదిక సామాజిక సేవా కార్యక్రమాలు అభినందనీయమని అన్నారు. అనంతరం సంస్థ తరపున సురేష్ లాల్‌కు ఘన సన్మానం చేశారు. కార్యక్రమంలో చైర్మన్ పోలోజు రాజ్ కుమార్, వేముల తిరుపతి రెడ్డి, జోనగోని యాదగిరి గౌడ్, సుద్దాల విద్యాసాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీ ఏర్పాట్లతో పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహిద్దాం : సీపీ సన్‌ప్రీత్ సింగ్





**వరంగల్, నవంబరు 27 (జై భీమ్ న్యూస్):**

త్వరలో జరగబోయే గ్రామ పంచాయతీ ఎన్నికలను ఎటువంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా పూర్తిగా ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు చేయాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ అధికారులను ఆదేశించారు. గురువారం కమిషనరేట్ కార్యాలయంలో నెలవారీ నేర సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మూడు విడతల్లో జరగనున్న ఎన్నికల నేపథ్యంలో ముందస్తు చర్యలు, బందోబస్తు, సమస్యాత్మక గ్రామాలు, పోలింగ్ కేంద్రాలపై విస్తృతంగా చర్చించారు. పోలీస్ స్టేషన్ వారీగా సమస్యాత్మక గ్రామాల సమాచారం సేకరించాలని సూచించారు. నామినేషన్ల దశ నుంచీ ఎన్నికల ప్రక్రియ పూర్తయ్యే వరకు నిర్లక్ష్యానికి తావు లేకుండా అప్రమత్తంగా ఉండాలని, గతంలో నేరాలకు పాల్పడినవారు, రౌడీ షీటర్లను బైండోవర్ చేయాలని, లైసెన్స్ ఆయుధాలను డిపాజిట్ చేయించాలని ఆదేశించారు. పక్క జిల్లాల నుంచి వచ్చే బందోబస్తు సిబ్బందితో పాటు అందుబాటులోని సిబ్బందిని సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. సమావేశంలో డీసీపీలు అంకిత్ కుమార్, రాజమహేంద్ర నాయక్, కవిత, ఏఎస్పీలు శుభం, చైతన్య, అదనపు డీసీపీలు రవి, ప్రభాకర్, బాలస్వామి, సురేష్‌కుమార్, శ్రీనివాస్, ఏసీపీలు ప్రశాంత్ రెడ్డి, నరసింగరావు తదితరులు పాల్గొన్నారు.

## కేయూ పరిశోధకురాలు ఎస్. స్వాతికి డాక్టరేట్ ప్రదానం

**హన్మకొండ, నవంబర్ 27 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ హెచ్?ర్ఎం విభాగానికి చెందిన పరిశోధకురాలు ఎస్. స్వాతికు డాక్టరేట్ ప్రదానం చేసినట్లు పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య రాజేందర్ కట్ల ప్రకటించారు. డాక్టర్ ఎస్. స్వాతి "స్టేటస్ ఆఫ్ ఉమెన్స్ సానిటరీ వర్కర్స్ ఇన్ మున్సిపల్ కార్పొరేషన్ ు ఏ స్టడీ ఆఫ్ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్" అనే అంశంపై తన పరిశోధనను విభాగ విశ్రాంత ఆచార్యులు ఆచార్య జి. సుధాకర్ పర్యవేక్షణలో విజయవంతంగా పూర్తిచేశారు. కటక్షాపూర్ గ్రామం, ఆత్మకూరు మండలం, హనుమకొండ జిల్లాకు చెందిన డాక్టర్ ఎస్. స్వాతిని విశ్వవిద్యాలయ బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు అభినందించారు.



## రాజ్యాంగం దేశ బలానికి పునాది : డీన్ ఆచార్య గాదె సమ్మయ్య



**హన్మకొండ, నవంబర్ 27 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ విశ్వవిద్యాలయం ఫార్మసీ కళాశాలలో గురువారం రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్యాకల్టీ ఆఫ్ ఫార్మసీ డీన్ ఆచార్య గాదె సమ్మయ్య ముఖ్య అతిథిగా హాజరై, భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో విద్యార్థులతో రాజ్యాంగ పీఠికను చదివించారు. డీన్ మాట్లాడుతూ, రాజ్యాంగ విలువలు ప్రతి భారతీయుడు ఆచరించాల్సిన జీవన సూత్రాలు. సమానత్వం, స్వేచ్ఛ, సామాజిక న్యాయం సాధనలో యువతే ముందుండాలి అని పిలుపునిచ్చారు. డాక్టర్ అంబేద్కర్ రెండు సంవత్సరాలు 11 నెలలు 18 రోజులు అహర్నిశలు శ్రమించి రాజ్యాంగాన్ని రూపుదిద్దారని గుర్తుచేశారు. అంబేద్కర్ రచనలోని ప్రతి అక్షరం బాంధవ్యాన్ని, ప్రజాస్వామ్యాన్ని ప్రతిబింబిస్తుంది అని అన్నారు. రాజ్యాంగంలోని అంబేద్కర్ దృక్పథం – ప్రతి పౌరుడికి సమాన హక్కులు, మహిళల సాధికారతకు చట్టపరమైన రక్షణ, అణగారిన వర్గాల పురోగతికి రిజర్వేషన్లు, కార్మికులకు హక్కులు, విద్యా%-%ఉద్యోగాల్లో సమాన అవకాశాలు, మత స్వేచ్ఛకు ప్రాధాన్యం. రాజ్యాంగం సక్రమంగా అమలైతే దేశం మరింత అభివృద్ధి పథంలో దూసుకుపోతుంది" అని డీన్ సమ్మయ్య పేర్కొన్నారు. మహిళా హక్కుల కోసం అంబేద్కర్ పోరాటం – హిందూ కోడ్ బిల్లుతో మహిళలకు దత్తత హక్కు, ఆస్తి హక్కు, వివాహ హక్కులను కల్పించడంలో అంబేద్కర్ చేసిన కృషి, ధైర్యం, దూరదృష్టి గురించి డీన్ ప్రత్యేకంగా చర్చించారు. "మహిళా హక్కుల కోసం మంత్రి పదవినే వదిలేసిన మహానుభావుడు అంబేద్కర్" అని ఆయన అన్నారు. కుల%-%మత, భౌతిక భేదాలు లేకుండా శాస్త్రీయ దృక్కోణంతో ఆలోచించాలి. రాజ్యాంగ స్ఫూర్తితో నూతన భారత నిర్మాణానికి విద్యార్థులు నేతృత్వం వహించాలి అని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు, పరిశోధకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్

**ఆర్మూర్, నవంబరు 28 (జై భీమ్ న్యూస్):**

ఆర్మూర్ మున్సిపల్ కమిషనర్ రాజు లంచం స్వీకరిస్తూ అవినీతి నిరోధక బ్యూరో (ఏసీబీ) అధికారులకు రెడ్ హ్యాండెడ్‌గా చిక్కారు. ఇంటి నంబర్ కేటాయింపు కోసం ఓ వ్యక్తి నుంచి రూ.20 వేలు లంచం డిమాండ్ చేసిన కమిషనర్, తన డ్రైవర్ భూమేశ్ ద్వారా మొత్తం తీసుకుంటుండగా ఏసీబీ దాడి చేసింది. డ్రైవర్ వద్ద నుంచి లెక్క చూపని రూ.4 లక్షలు స్వాధీనం చేసుకున్నారు. లంచం తీసుకునే చర్యల్లో కమిషనర్ ప్రత్యక్ష ప్రమేయం ఉన్నట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. ఈ ఘటనతో ఆర్మూర్ మున్సిపాలిటీ వర్గాల్లో కలకలం రేగింది. కేసు నమోదు చేసిన ఏసీబీ తదుపరి విచారణ చేపట్టింది.



## హనుమకొండలో పీఎం శ్రీ పాఠశాలల జిల్లాస్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

**నవంబర్ 28, 29 తేదీల్లో జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో రెండు రోజుల పాటు పోటీలు**

**హన్మకొండ, నవంబర్ 28 (జై భీమ్ న్యూస్)**

డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ తెలంగాణ ఆదేశాల మేరకు, హనుమకొండ జిల్లాలోని 16 పీఎం శ్రీ ఉన్నత పాఠశాలలకు చెందిన విద్యార్థుల కోసం జిల్లాస్థాయి క్రీడా పోటీలు శుక్రవారం నుండి జవహర్లాల్ నెహ్రూ స్టేడియం, బస్టాండ్ రోడ్, హనుమకొండలో ప్రారంభమయ్యాయి. ఈ పోటీలు నవంబర్ 28, 29 తేదీల్లో రెండు రోజులు జరుగనున్నాయి. ఈ సందర్భంగా ఫుట్‌బాల్, ఖో–ఖో, కబడ్డీ, వాలీబాల్, అథ్లెటిక్స్ విభాగాల్లో ు 100 మీటర్ల రన్నింగ్, లాంగ్ జంప్, షాట్‌పుట్ ు వంటి క్రీడల్లో విద్యార్థులు ప్రతిభ కనబరచనున్నారు. ఇటీవల నవంబర్ 25 మరియు 26 తేదీల్లో అన్ని పీఎం శ్రీ పాఠశాలలో పాఠశాల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించగా, వాటి ద్వారా ఎంపికైన విద్యార్థులు ఇప్పుడు జిల్లాస్థాయి పోటీల్లో పాల్గొంటున్నారు. ఫుట్‌బాల్ కోసం 13 మంది విద్యార్థులు సెయింట్ గాబ్రియేల్ హైస్కూల్, కాజీపేట్‌లో జరుగుతున్న పోటీలకు పంపించబడగా, ఖో–ఖో, కబడ్డీ, వాలీబాల్ కోసం ప్రతి విభాగంలో 10 మంది చొప్పున, 100 మీటర్ల రన్నింగ్, షాట్‌పుట్, లాంగ్ జంప్ కోసం ఒక్కో విద్యార్థి చొప్పున, బాలురు %-% బాలికల విభాగాల నుండి మొత్తం 79 మంది విద్యార్థులు జవహర్లాల్ నెహ్రూ స్టేడియంలో తమ ప్రతిభను ప్రదర్శిస్తున్నారు. విద్యార్థులతో పాటు సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు క్రీడా శిక్షకులు కూడా హాజరైనారు. జిల్లాస్థాయి పోటీల్లో విజేతలను రాష్ట్రస్థాయి పీఎం శ్రీ క్రీడా పోటీలకు హనుమకొండ జిల్లా తరఫున ఎంపిక చేసి పంపనున్నారు. మరిన్ని వివరాలకు స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా హనుమకొండ శాఖ కార్యదర్శి, సమగ్ర శిక్ష ప్లానింగ్ కోఆర్డినేటర్ బి. మహేష్, క్వాలిటీ కోఆర్డినేటర్ బి. మన్మోహన్‌లను ప్రధానోపాధ్యాయులు సంప్రదించవచ్చని జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు.

## హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లో మీడియా సెంటర్ ప్రారంభం

**గ్రామపంచాయతీ ఎన్నికల సమాచారానికి ప్రత్యేక వేదిక**

**హన్మకొండ, నవంబర్ 28(జై భీమ్ న్యూస్)**

గ్రామపంచాయతీ రెండో సాధారణ ఎన్నికల నేపథ్యంలో హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మీడియా సెంటర్‌ను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ స్నేహ శబరీష్ రిబ్బన్ కట్ చేసి గురువారం ప్రారంభించారు. తర్వాత ఆమె సెంటర్‌లో చేసిన ఏర్పాట్లను పరిశీలించి, వివరణలను డిఆర్డిఓ మేన శ్రీను, ఇన్‌చార్జ్ డిపిఆర్ఓ అయూబ్ అలీ నుండి తెలుసుకున్నారు. ఈ మీడియా సెంటర్‌లో గ్రామపంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్, ఎన్నికల సంఘం జారీ చేసిన నియమ%-%నిబంధనలు, మూడు విడతల్లో జరిగే పంచాయతీల ఎన్నికల మండలాల వారీ షెడ్యూల్, ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల వివరాలు వంటి కీలక సమాచారాన్ని అందుబాటులో ఉంచారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ, గ్రామపంచాయతీ ఎన్నికలకు సంబంధించిన అన్ని సమాచారం ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియాకు సమయానికి చేరేలా మీడియా సెంటర్ పనిచేయాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ సెల్ (ఎంసిఎంసి) ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఎంసిఎంసి సెల్ ద్వారా చెల్లింపు వార్తలను గుర్తించడం, ప్రచార ప్రకటనలకు సంబంధించిన అనుమతులను సకాలంలో మంజూరు చేయడం, సోషల్ మీడియాలో వచ్చే పోస్టులను నిరంతరం పర్యవేక్షించడం జరుగుతుందని ఆమె స్పష్టం చేశారు. ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఉల్లంఘించే పోస్టులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. పారదర్శకంగా, నిష్పక్షపాతంగా ఎన్నికలు నిర్వహించడంలో మీడియా సహకారం అత్యంత కీలకమని కలెక్టర్ కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, ట్రైనీ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రోహిత్ నేతతో పాటు పలువురు అధికారులు పాల్గొన్నారు.



# మొదలైన పంచాయతీ ఎన్నికల సందడి..

**నోటిఫికేషన్ విడుదల.. నామినేషన్లు షురూ!**
**మూడు విడతల్లో జరగనున్న ఎన్నికలు**

**హైదరాబాద్,నవంబర్27(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీ ఎన్నికలకు రాజకీయ సందడి మొదలైంది. రాష్ట్ర ఎన్నికల సంఘం (ఎస్ఈసీ) తొలి విడత ఎన్నికలకు సంబంధించి నోటిఫికేషన్ విడుదల చేసింది. ఈ ఎన్నికలు మూడు విడతల్లో జరగనున్నాయి. తొలి విడత పోలింగ్ డిసెంబర్ 11న, రెండో విడత డిసెంబర్ 14న, మూడో విడత డిసెంబర్ 17న జరిగేలా షెడ్యూల్ ఖరారు చేశారు. ఈ పంచాయతీ ఎన్నికలు 12,760 గ్రామ పంచాయతీలు, 1,13,534 వార్డులకు జరుగుతాయి. నోటిఫికేషన్ విడుదల కావడంతో పలు చోట్ల అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు.తొలి దశ నామినేషన్లు వేస్తున్నారు అభ్యర్థులు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గురువారం ఉదయం 10:30 నిమిషాల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు దాఖలు చేయడానికి అవకాశం కల్పించారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో 555 పంచాయతీలు, 4952 వార్డు స్థానాలకు మొదటి విడత ఎన్నికలు జరుగుతున్నాయి. గురువారం నుంచి ఈ నెల 29వ తేదీ వరకు నామినేషన్ల స్వీకరణ కొనసాగుతోంది. వరంగల్ 91 పంచాయతీలు, 800ల వార్డు స్థానాలకు ఎన్నికలు నిర్వహిస్తున్నారు. హనుమకొండ జిల్లా 69 పంచాయతీలు , 658 వార్డు స్థానాలు, మహబూబాబాద్ జిల్లా 155 పంచాయతీలు, 1338 వార్డు స్థానాలు, జనగామ జిల్లా 110 పంచాయతీలు,1024 వార్డు స్థానాలు, జయశంకర్ భూపాలపల్లి జిల్లా 82 పంచాయతీలు, 712 వార్డు స్థానాలు, ములుగు జిల్లా 48 పంచాయతీలు, 420 వార్డు స్థానాలకు గానూ ఎన్నికలు జరగుతున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా మొదటి విడత గ్రామ పంచాయతీ ఎన్నికల నామినేషన్లు ప్రారంభమయ్యాయి. మొదటి విడతలో 630 గ్రామ పంచాయతీలు, 5,598 వార్డులకు నామినేషన్స్ స్వీకరిస్తున్నారు. నల్గొండ జిల్లాలో నల్గొండ, చండూరు రెవెన్యూ డివిజన్లలోని 318 గ్రామ పంచాయతీలు, 2,870 వార్డులకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. సూర్యాపేట జిల్లాలో సూర్యాపేట, తుంగతుర్తి రెవెన్యూ డివిజన్లలోని 159 గ్రామ పంచాయతీలు, 1,442 వార్డులకు నామినేషన్లు జరుగుతోంది. యాదాద్రి – భువనగిరి జిల్లాలో భువనగిరి రెవెన్యూ డివిజన్‌లోని 153 గ్రామ పంచాయతీలు, 1,286 వార్డులకు నామినేషన్ల ప్రక్రియ కొనసాగుతోంది. ఈరోజు ఉదయం 10:30 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్స్ స్వీకరిస్తున్నారు.ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో... తొలి విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల పర్వం మొదలైంది. ఆదిలాబాద్ జిల్లాలో 166, మంచిర్యాల జిల్లాలో 90, నిర్మల్ జిల్లాలో 136, కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలో 114 సర్పంచ్, వార్డు స్థానాలకు తొలివిడత ఎన్నికలు జరుగుతోంది. అయితే, హైకోర్టు ఆదేశాల కారణంగా ములుగు, కరీంనగర్, ఖమ్మం జిల్లాల్లోని 32 పంచాయతీలకు ఎన్నికలు జరగవు. తొలి విడతకు సంబంధించి నోటిఫికేషన్ విడుదలవ్వడంతో.. ఈ దశలో 189 మండలాల్లో 4,236 గ్రామ పంచాయతీలకు, 37,440 వార్డులకు ఎన్నికలు జరుగనున్నాయి. సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలతో పాటు ఉపసర్పంచ్ ఎన్నిక కూడా అదే రోజు పూర్తి చేయాలని ఎస్ఈసీ కమిషనర్ రాణి కుముదిని ప్రకటించారు. తొలి విడతకు సంబంధించి నామినేషన్ల ప్రక్రియ ప్రారంభమైంది. రోజూ ఉదయం 10:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. తొలి విడత నామినేషన్ల సమర్పణకు చివరి తేదీ నవంబర్ 29. ఆ తర్వాత నవంబర్ 30న నామినేషన్ల పరిశీలన జరుగుతుంది. నామినేషన్ల ఉపసంహరణకు డిసెంబర్ 3 వరకు అవకాశం ఉంది. డిసెంబర్ 11న పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుంది. ఈ ఎన్నికల కోసం గ్రామాల్లో ఫొటోతో కూడిన ఓటర్ల జాబితాలను ప్రదర్శిస్తారు. బ్యాలెట్ పేపర్లతో ఓటింగ్ జరుగుతుంది. నోటా (నాన్ ఆఫ్ ది అబౌవ్) ఆప్షన్ కూడా ఉంటుంది.పోలింగ్ పూర్తయిన అదే రోజు మధ్యాహ్నం 2 గంటల నుంచి లెక్కింపు ప్రారంభమై, పూర్తయిన వెంటనే ఫలితాలు ప్రకటిస్తారు. ఉప సర్పంచ్ ఎన్నిక కూడా అదే రోజు లేదా తదుపరి రోజు పూర్తి అవుతుంది. మొత్తం 31 జిల్లాల్లో 545 మండలాల్లో ఈ ఎన్నికలు జరుగుతాయి. ఓటర్ల సంఖ్య 1.66 కోట్లు, వీరిలో మహిళలు 85.12 లక్షలు, పురుషులు 81.42 లక్షలు ఉన్నారు. రిజర్వేషన్ల పట్ల వివాదాలు ఉన్నప్పటికీ, బీసీలకు 17.08 శాతం (2,176 పంచాయతీలు) కేటాయించారు. దీనిపై బీసీ సంఘాలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి.ఈ ఎన్నికలు గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు కీలకం. గత 20 నెలలుగా ప్రత్యేక అధికారులు పరిపాలన చేస్తున్నారు. ఇప్పుడు కొత్త నాయకులు ఎన్నికయ్యే అవకాశం ఉంది. ఎస్ఈసీ ఫిర్యాదులకు టోల్‌ఫ్రీ నంబర్ (9240021456) ఉంది. మొబైల్ యాప్ ద్వారా కూడా ఫిర్యాదులు నమోదు చేయవచ్చు. ఈ ఎన్నికలతో గ్రామాల్లో మార్పు రావాలని ఆశిస్తున్నారు. మొత్తం ప్రక్రియ డిసెంబర్ 17తో ముగుస్తుంది. ఓటర్లు తమ హక్కును వాడుకోవాలని ఎస్ఈసీ పిలుపునిచ్చింది.

## సొంత ఖర్చులతోనే లోకేశ్ విమాన ప్రయాణాలు

### లోకేష్ పై ఆరోపణలపై టీడీపీ నేతలు స్పష్టత

**అమరావతి,నవంబర్27(జై భీమ్ న్యూస్):**

ఏపీ మంత్రి నారా లోకేశ్ విమాన ప్రయాణాలకు ప్రభుత్వ సొమ్మును వినియోగిస్తున్నారంటూ వస్తున్న ఆరోపణలపై టీడీపీ నేతలు స్పష్టతనిచ్చారు. ఆయన తన పర్యటనలన్నింటికీ సొంతంగానే ఖర్చు చేస్తున్నారని, ఈ ఆరోపణలు పూర్తిగా అవాస్తవమని తేల్చి చెప్పారు. కావాలనే ఓ వర్గం మీడియా తప్పుడు ప్రచారం చేస్తోందని వారు మండిపడ్డారు. జగన్‌కు చెందిన పత్రికలో లోకేశ్ 77 సార్లు హైదరాబాద్‌కు విమానంలో వెళ్లారని, ప్రభుత్వ ధనాన్ని దుర్వినియోగం చేశారని కథనం ప్రచురించడాన్ని టీడీపీ నేతలు తీవ్రంగా ఖండించారు. పెట్టుబడుల సాధన కోసం వెళ్లే అధికారిక పర్యటనలకు సైతం లోకేశ్ తన సొంత డబ్బునే వాడుతున్నారని గుర్తు చేశారు. టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శిగా తెలంగాణ పార్టీ వ్యవహారాలు చూసే బాధ్యత కూడా ఆయనపై ఉందని, అందుకే తరచూ హైదరాబాద్ వెళ్లాల్సి వస్తోందని వివరించారు. గతంలో జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి ప్యాలెస్‌కు 15 కిలోమీటర్ల దూరంలోని కార్యక్రమానికి ప్రభుత్వ ఖర్చుతో ప్రత్యేక విమానంలో వెళ్లారని, కానీ లోకేశ్ అలా ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయలేదని విమర్శించారు. గతంలో 'చినబాబు చిరుతిండి' అంటూ తప్పుడు వార్తలు రాసినప్పుడే లోకేశ్ పరువు నష్టం దావా వేశారని, అయినా ఆ పత్రిక బుద్ధి మారలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## జవాబుదారీతనం తప్పనిసరి

**బాధ్యతారాహిత్యంగా ఉండటం ఏంటి?**
**ఆన్‌లైన్ కంటెంట్‌పై బాధ్యత ఉండాల్సిందే**
**సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు**

**న్యూఢిల్లీ,నవంబర్ 27(జై భీమ్ న్యూస్):**

సామాజిక మాధ్యమాల్లో అప్‌లోడ్ చేసే కంటెంట్‌కు ఎవరో ఒకరు తప్పనిసరిగా బాధ్యత వహించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. సొంతంగా ఛానల్ ప్రారంభించినంత మాత్రాన ఎవరికీ జవాబుదారీగా ఉండననుకోవడం సరికాదని ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం అభిప్రాయపడింది. ప్రముఖ యూట్యూబర్ రణ్‌వీర్ అలహాబాదియాకు సంబంధించిన ఓ వివాదంపై గురువారం విచారణ సందర్భంగా ఈ కీలక వ్యాఖ్యలు చేసింది. ఓ హాస్య కార్యక్రమంలో పాల్గొన్న వ్యక్తిని తల్లిదండ్రులు, శృంగారంపై అభ్యంతరకర ప్రశ్నలు అడిగిన ఘటనలో రణ్‌వీర్ వివాదాస్పదుడయ్యారు. ఈ కేసు విచారణకు రాగా, ధర్మాసనం పలు కీలక ప్రశ్నలు సంధించింది. "అసభ్యకరమైన కంటెంట్ అప్‌లోడ్ చేస్తే అది వైరల్ అవుతుంది, లక్షల మంది చూస్తారు. దీన్ని ఎలా నియంత్రిస్తారు? దేశ వ్యతిరేక కంటెంట్ పెట్టినప్పుడు దానికి సదరు క్రియేటర్ బాధ్యత వహిస్తారా?" అని కేంద్రాన్ని ప్రశ్నించింది. కేంద్రం తరఫున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా వాదనలు వినిపిస్తూ, ఇది కేవలం అశ్లీలతకు సంబంధించిన అంశం కాదని, యూజర్లు సృష్టించే కంటెంట్‌లోని లోపాలను ఇది ఎత్తిచూపుతోందని అన్నారు. భావ వ్యక్తీకరణ స్వేచ్ఛను వక్రీకరించకూడదని ఆయన పేర్కొన్నారు. వాదనలు విన్న ధర్మాసనం, ఆన్‌లైన్ కంటెంట్‌ను పర్యవేక్షించే వ్యవస్థ ఉన్నప్పటికీ ఇలాంటివి ఎందుకు జరుగుతున్నాయని కేంద్రాన్ని నిలదీసింది. సోషల్ మీడియాలో వినియోగదారులు సృష్టించే కంటెంట్‌ను నియంత్రించేందుకు సరైన నిబంధనలు రూపొందించాలని ఆదేశించింది. ఇందుకు కేంద్రానికి నాలుగు వారాల సమయం ఇచ్చింది.

## తిరుపతి నగరంలో.. వసుదైక కుటుంబం

### 600 ఎకరాల విస్తీర్ణంలో మెగా టౌన్‌షిప్

### 3వేల కోట్ల పెట్టుబడితో డెల్లా గ్రూప్ సిద్ధం

### వివరాలు వెల్లడించిన మంత్రి అనగాని సత్యప్రసాద్

**అమరావతి,నవంబర్27(జై భీమ్ న్యూస్):**

తిరుపతి నగరంలో 600 ఎకరాల విస్తీర్ణంలో రూ. 3,000 కోట్ల వ్యయంతో మెగా ఆధ్యాత్మిక టౌన్‌షిప్ నిర్మించేందుకు డెల్లా గ్రూప్ ముందుకొచ్చింది. ఈ ప్రాజెక్ట్‌కు రాష్ట్ర రెవెన్యూ మరియు రిజిస్ట్రేషన్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ వెల్లడించారు.. తిరుపతిలో త్వరలో చేపట్టనున్న ఈ ప్రాజెక్ట్ వివరాలను మంత్రి అనగానికి డెల్లా గ్రూప్ ప్రతినిధులు వివరణాత్మకంగా వివరించారు. ఈ టౌన్‌షిప్‌లో 5 వేల ఏళ్ల హిందూ మత సాంస్కృతిక చరిత్రను ప్రతిబింబించే ప్రత్యేక ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. డెల్లా గ్రూప్ ప్రతినిధులు ప్రాజెక్ట్ ప్రధాన ఆకర్షణగా 'వసుదైక కుటుంబం' పేరిట ప్రపంచ సేవలు, ధార్మిక అధ్యయనం, సాంస్కృతిక వారసత్వ ప్రదర్శనలు, వసతి, విద్య, వినోదం వంటి సేవలను ఒకేచోట ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్ట్ కేవలం నిర్మాణ ప్రణాళిక కాకుండా, భారతీయ సంస్కృతి, ఆధ్యాత్మికతను ప్రపంచానికి పరిచయం చేసే గ్లోబల్ ఎ÷–లాట్‌ఫామ్‌గా నిలుస్తుందని పేర్కొన్నారు. త్వరిత అనుమతుల కోసం మంత్రి హామీ ఇచ్చారు.. ప్రతినిధుల విజ్ఞప్తికి స్పందించిన మంత్రి అనగాని మాట్లాడుతూ.. ఈ భారీ ఆధ్యాత్మిక ప్రాజెక్ట్‌ను రాష్ట్రం స్వాగతిస్తోంది. టౌన్‌షిప్ నిర్మాణానికి కావాల్సిన అనుమతులు త్వరగా లభించేలా ప్రభుత్వం సహకరిస్తుందన్నారు.. అలాగే, ఈ ప్రాజెక్ట్‌పై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుతో కూడా చర్చిస్తానని మంత్రి భరోసా ఇచ్చారు. ఈ ప్రాజెక్ట్‌తో తిరుపతికి కొత్త గుర్తింపు వస్తుందనే నమ్మకాన్ని వ్యక్తం చేశారు అనగాని.. ఈ టౌన్‌షిప్ నిర్మాణం పూర్తయితే.. ఆధ్యాత్మిక టూరిజం, అంతర్జాతీయ పెట్టుబడులు, ఉద్యోగావకాశాలు, సాంస్కృతిక–పర్యాటక అభివృద్ధి.. వంటి రంగాల్లో తిరుపతి కొత్త స్థాయికి చేరుకునే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ప్రాజెక్టుపై త్వరలో రాష్ట్ర ప్రభుత్వం అధికారిక ప్రకటన చేసే అవకాశముంది.

## ఆన్‌లైన్ బెట్టింగ్‌లో రూ.కోటిన్నర పోగొట్టుకున్న అంబర్‌పేట్ ఎస్ఐ భాను ప్రకాష్

**హైదరాబాద్, నవంబరు 27 (జై భీమ్ న్యూస్):**



అంబర్‌పేట్ పోలీస్ స్టేషన్ క్రైమ్ బ్రాంచ్ ఎస్ఐ భాను ప్రకాష్ (రాయచోటి, ఏపీ మూలాలు) 2018 నుంచి ఆన్‌లైన్ బెట్టింగ్‌లకు బానిసై రూ.కోటిన్నరకు పైగా పోగొట్టుకున్నారు. ఈ క్రమంలో సర్వీస్ రివాల్వర్‌ను కుదువ పెట్టడం, దొంగతనం కేసులో స్వాధీనం చేసుకున్న 4.3 తులాల బంగారాన్ని దుకాణంలో కుదువ పెట్టడం బయటపడింది. లోక్ అదాలత్‌లో కేసు పరిష్కారమై యజమాని బంగారం తిరిగి అడిగితే "కనిపించడం లేదు" అని చెప్పిన ఎస్ఐని పోలీసులు విచారించి బంగారాన్ని రికవరీ చేశారు. ఏపీలో ఎలక్ట్రికల్ ఏఈ ఉద్యోగం వచ్చిందని రిలీవ్ కోరి వెపన్ డిపాజిట్ చేయాలని అడగ్గా విషయం బయటపడింది. భాను ప్రకాష్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## స్థానిక సంస్థల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి

**మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**



**ఐనవోలు (జై భీమ్ న్యూస్):**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పిలుపునిచ్చారు. గురువారం ఐనవోలు మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల కన్వీనర్ తంపుల మోహన్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎర్రబెల్లి మాట్లాడుతూ ు రెండేళ్ల కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాలు మోసపోయామని బాధపడుతున్నాయని, స్థానిక ఎన్నికలపై సర్వేలన్నీ బీఆర్ఎస్ వైపే ఉన్నాయని అన్నారు. ప్రతి కార్యకర్త సైనికుడిలా పని చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఐనవోలు గ్రామం నుంచి 150 మంది వివిధ పార్టీల నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్‌లో చేరారు. కార్యక్రమంలో మెట్టు శ్రీను, తక్కలపెల్లి చందర్ రావు (మండల వర్కింగ్ ప్రెసిడెంట్), గుజ్జ గోపాల్ రావు (మండల ఎన్నికల ఇంచార్జ్), పోలేపల్లి రామ్మూర్తి (మండల ఎన్నికల ఇంచార్జ్), మాజీ సర్పంచులు పల్లకొండ సురేష్, ఉస్మాన్ ఆలీ, కంజర్ల రమేష్, ఇంచార్జిలు జైపాల్ రెడ్డి, క్రాంతి, వేణు, జయశంకర్, జగపతి, శ్రీనివాస్, రాజేందర్, రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు తాటికాయల కుమార్, సుదర్శన్, అశోక్, రాజేంద్ర ప్రసాద్, జిందా, జన్ను రాజు, కుమారస్వామి, మామిండ్ల సంపత్, కట్కూరి చంద్రమౌళి, కట్కూరి బాబు, జక్కుల రాజు, చందర్, సంపత్, రామారావు, సోమయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల మాక్ అసెంబ్లీపై యనమల ప్రశంసలు

**అమరావతి,నవంబర్27(జై భీమ్ న్యూస్):**

చిన్న పిల్లలైనా చక్కగా అసెంబ్లీ నడిపారంటూ విద్యార్థుల మాక్ అసెంబ్లీపై టీడీపీ సీనియర్ నేత యనమల రామకృష్ణుడు ప్రశంసలు కురిపించారు. వాళ్లను చూసైనా మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధినేత జగన్ ప్రజా సమస్యలపై ఎలా వ్యవహరించాలో నేర్చుకోవాలంటూ హితవు పలికారు. ఇప్పటికైనా అసెంబ్లీకి హాజరై ప్రజాసమస్యలపై చర్చించాలని జగన్ కు సూచించారు.ప్రజలకు ప్రతినిధిగా జనం సమస్యలపై బయటకన్నా సభలో మాట్లాడడం వల్ల ప్రయోజనం కలుగుతుందనే విషయాన్ని ఆయన గుర్తించాలన్నారు. లేదంటే త్వరలోనే అర్హత కోల్పోయే పరిస్థితి వస్తుందని జగన్ ను ఆయన హెచ్చరించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాక్ అసెంబ్లీ నడిపిన తీరును యనమల కొనియాడారు. ఎలాంటి బహిష్కరణలకు తావివ్వకుండా, ప్రజా సమస్యలను సభలోనే ప్రస్తావిస్తూ బాధ్యతాయుతంగా వ్యవహరించారని మెచ్చుకున్నారు.



# కుంభకోణానికి ఆస్కారమే లేదు

**ఇండస్ట్రీయల్ పాలసీప దుష్ప్రచారం**
**పొల్యూషన్ ఫ్రీగా చేయడమే లక్ష్యం**
**మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి వెల్లడి**

**హైదరాబాద్,నవంబర్27(జై భీమ్ న్యూస్):**

ఇండస్ట్రీయల్ పాలసీ పై కొంతమంది అసత్య ప్రచారం చేస్తున్నారని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. భాగ్యనగరాన్ని పొల్యూషన్ ఫ్రీగా చేయడమే తమ ప్రభుత్వ పాలసీ లక్ష్యమని వ్యాఖ్యానించారు. ఈ పాలసీలో కుంభకోణానికి ఆస్కారమే లేదని స్పష్టం చేశారు. తమ ప్రభుత్వం తెచ్చింది పారదర్శకమైన పాలసీ అని చెప్పుకొచ్చారు. గురువారం గాంధీభవన్‌లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మీడియాతో మాట్లాడారు . బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు తాము తెచ్చిన ఇండస్ట్రీయల్ పాలసీ అర్థం కాలేదని తెలిపారు. ప్రతిపక్షాల నేతలు కావాలనే తమ ప్రభుత్వంపై బురద జల్లుతున్నారని ధ్వజమెత్తారు. హైదరాబాద్ నగరాన్ని కాలుష్య రహితంగా మార్చేందుకు ఇండస్ట్రీలను ఓఆర్ఆర్ బయటకు పంపాలనే డిమాండ్ ఉందని గుర్తుచేశారు. ఈ పాలసీ తమ ప్రభుత్వం కొత్తగా తెచ్చినది కాదని వివరించారు. కేసీఆర్ ప్రభుత్వంలో కూడా ఈ పాలసీపై చర్చ జరిగిందని గుర్తుచేశారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చేది లేదని... పాలసీ మార్చేది లేదని చెప్పుకొచ్చారు. ఇండస్ట్రీయల్ పాలసీ రూపకల్పనలో తాను భాగమై ఉన్నానని వివరించారు. కొత్త ఇండస్ట్రీయల్ పాలసీతో తెలంగాణ రాష్ట్రానికి అదనపు ఆదాయం వస్తుందని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేసినా ప్రతిపక్షాల నేతలకు వ్యతిరేకించాలనే ఉద్దేశ్యం తప్పా ఏం లేదని విమర్శించారు. అయితే, నల్గొండ డీసీసీ నియామకంపై స్పందించడానికి నిరాకరించారు. పార్టీ ఇంటర్నల్ విషయాలను బయట మాట్లాడనని తెలిపారు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి. తమ ప్రభుత్వంలో విద్యుత్ శాఖలో ఎలాంటి కుంభకోణం జరగలేదని చెప్పుకొచ్చారు. కేసీఆర్ హయాంలో భద్రాద్రి కొత్తగూడెం పవర్ ప్రాజెక్టు పెద్ద కుంభకోణం జరిగిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఇండియా బుల్ అనే కంపెనీ దగ్గర ఉపయోగంలో లేని ఎక్విప్‌మెంట్ ఎందుకు కొన్నదని ప్రశ్నించారు. భద్రాద్రి ప్రాజెక్టులో అవుట్ డేటెడ్ టెక్నాలజీ వాడాల్సిన అవసరం ఏముంది..? అని నిలదీశారు. భద్రాద్రి ప్రాజెక్టు అనవసరంగా తెలంగాణ ప్రజలపై రుద్దిన ప్రాజెక్టు అని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి విమర్శలు చేశారు.

# యువత వల్లే స్టార్టప్ విప్లవం

**ప్రపంచానికే ఆదర్శం మన యువత**
**దేశంలో 1.5 లక్షల స్టార్టప్‌ల ఏర్పాటు**
**మూడో అతిపెద్ద వ్యవస్థగా భారత్**
**ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసలు**

**న్యూఢిల్లీ,నవంబర్ 27(జై భీమ్ న్యూస్):**

భారత యువత, ముఖ్యంగా జెన్-జెడ్ (%+వఆ ్గ%) తరం వారి ఆత్మవిశ్వాసం, సామర్థ్యం ప్రపంచానికే ఆదర్శమని ప్రధాని నరేంద్ర మోదీ ప్రశంసించారు. వారి సానుకూల దృక్పథం, సృజనాత్మకత ప్రపంచ యువతకు ఒక బెంచ్‌మార్క్‌ను నిర్దేశించగలవని ఆయన అన్నారు. గురువారం భారత అంతరిక్ష స్టార్టప్ 'స్కైరూట్'కు చెందిన ఇన్ఫినిటీ క్యాంపస్‌ను, సంస్థ తొలి ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-%×%'ను వీడియో కాన్ఫరెన్సింగ్ ద్వారా ఆవిష్కరించిన సందర్భంగా ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ... "మన యువత, మన జెన్-జెడ్ ప్రతి రంగంలోని సవాళ్లకు పరిష్కారాలను అభివృద్ధి చేస్తున్నారు. వారి ఆత్మవిశ్వాసం ప్రపంచవ్యాప్తంగా ఉన్న యువ ఆవిష్కర్తలకు స్ఫూర్తినిస్తుంది" అని తెలిపారు. భారత ప్రభుత్వం అంతరిక్ష రంగాన్ని ప్రైవేటుకు తెరిచినప్పుడు, మన యువత ఆ అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుందని ఆయన గుర్తుచేశారు. దేశంలో ప్రైవేట్ అంతరిక్ష విప్లవానికి యువత ఉత్సాహమే కారణమని ప్రధాని పేర్కొన్నారు. ప్రస్తుతం 300కు పైగా స్పేస్ స్టార్టప్‌లు భారత అంతరిక్ష భవిష్యత్తుకు కొత్త ఆశలు కల్పిస్తున్నాయని చెప్పారు. ఈ స్టార్టప్‌లలో చాలా వరకు పరిమిత వనరులతో చిన్న బృందాలుగా ప్రారంభమైనప్పటికీ, ఉన్నత శిఖరాలకు చేరాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నాయని కొనియాడారు. గత దశాబ్ద కాలంలో దేశంలో స్టార్టప్ విప్లవం వచ్చిందని, భారత్ ఇప్పుడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద స్టార్టప్ వ్యవస్థగా అవతరించిందని మోదీ నొక్కిచెప్పారు. దేశంలో 1.5 లక్షలకు పైగా రిజిస్టర్డ్ స్టార్టప్‌లు ఉన్నాయని, ఇవి కేవలం పెద్ద నగరాలకే పరిమితం కాకుండా చిన్న పట్టణాలు, గ్రామాల నుంచి కూడా పుట్టుకొస్తున్నాయని వివరించారు. ఫిన్‌టెక్, అగ్రిటెక్, హెల్త్‌టెక్ వంటి రంగాలతో పాటు ఇప్పుడు డీప్-టెక్, హార్డ్‌వేర్ ఆవిష్కరణల వైపు కూడా యువత అడుగులు వేస్తోందని ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు.

# కేసీఆర్ ఓఎస్‌డీని విచారించిన సిట్

**ఫోన్ ట్యాపింగ్ కేసుపై విచారణ**
**రెండు గంటల పాటు కొనసాగిన విచారణ**

**హైదరాబాద్,నవంబర్27(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ రాజకీయాల్లో ప్రకంపనలు సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ కేసు దర్యాప్తు మళ్లీ వేగం పుంజుకుంది. ఈ కేసు విచారణలో భాగంగా ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) గురువారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ వ్యక్తిగత సహాయకుడిగా (ఓఎస్‌డీ) పనిచేసిన రాజశేఖర్ రెడ్డిని ప్రశ్నించింది. జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో సుమారు రెండు గంటల పాటు జరిగిన ఈ విచారణలో అధికారులు కీలక సమాచారం రాబట్టినట్లు తెలుస్తోంది. హైదరాబాద్ నూతన పోలీస్ కమిషనర్‌గా సజ్జనార్ బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఈ కేసుపై ప్రత్యేకంగా దృష్టి సారించారు. ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించి, దర్యాప్తును వేగవంతం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలోనే బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అత్యంత కీలకంగా వ్యవహరించిన రాజశేఖర్ రెడ్డిని సిట్ విచారణకు పిలవడం ప్రాధాన్యత సంతరించుకుంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఇంటెలిజెన్స్ విభాగం ద్వారా రాజకీయ ప్రత్యర్థులు, వ్యాపారవేత్తలు, మీడియా ప్రతినిధుల ఫోన్లను అక్రమంగా ట్యాప్ చేశారన్నది ప్రధాన ఆరోపణ. ఈ కేసులో ఇప్పటికే పలువురు పోలీసు అధికారులను సస్పెండ్ చేయగా, కీలక నిందితుడిగా ఉన్న మాజీ అధికారి రాధాకిషన్ రావును అరెస్టు చేశారు. 'బీఆర్ఎస్ సుప్రీం' ఆదేశాల మేరకే తాము పనిచేశామని రాధాకిషన్ రావు తన రిమాండ్ రిపోర్టులో పేర్కొనడం సంచలనం రేపింది. ఈ క్రమంలోనే కేసీఆర్‌కు అత్యంత సన్నిహితుడైన రాజశేఖర్ రెడ్డిని విచారించడం ద్వారా మరిన్ని వివరాలు రాబట్టాలని సిట్ భావిస్తోంది. రాజశేఖర్ రెడ్డి ఇచ్చిన సమాచారం ఆధారంగా ఈ కేసులో మరికొందరు కీలక వ్యక్తులను కూడా సిట్ విచారణకు పిలిచే అవకాశం ఉందని తెలుస్తోంది. ఈ దర్యాప్తు ఫలితాలు తెలంగాణ రాజకీయాల్లో ఎలాంటి మార్పులకు దారితీస్తాయోనని సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# ధాన్యం కొనుగోలు వేగవంతం

**దళారులను నమ్మి రైతులు మోసపోవద్దు**
**8.22 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరణ**
**వినియోగదారుల వ్యవహారా శాఖ మంత్రి నాదెండ్ల**

**అమరావతి,నవంబర్27(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేశామని, రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని రాష్ట్ర పౌరసరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధరకే ధాన్యం అమ్ముకోవాలని సూచించారు. గురువారం విజయవాడలోని సివిల్ సప్లైస్ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో నేటి వరకు 8,22,000 మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించి, రైతుల ఖాతాల్లో రూ. 1,713 కోట్లు జమ చేసినట్లు వెల్లడించారు. ధాన్యం కొనుగోలు చేసిన 4 నుంచి 6 గంటల్లోనే రైతుల ఖాతాల్లో నగదు జమ చేస్తున్నామని, రైతులు రూపాయి కూడా నష్టపోకుండా కల్లాల వద్దే ధాన్యం కొంటున్నామని స్పష్టం చేశారు. కొంతమంది నేతలు ధాన్యం కొనుగోళ్లపై అనవసరంగా అబద్ధాలు ప్రచారం చేస్తున్నారని, రైతులు అలాంటి వాటి పట్ల అప్రమత్తంగా ఉండాలని కోరారు. గత ప్రభుత్వం రైతులకు రూ. 1,674 కోట్ల బకాయిలు పెడితే, ప్రస్తుత కూటమి ప్రభుత్వం ఆ బకాయిలన్నింటినీ చెల్లించిందని గుర్తుచేశారు. ఈ సీజన్‌లో ఒక్క కృష్ణా జిల్లాలోనే లక్షా 7 వేల టన్నుల ధాన్యం సేకరించడం ఒక రికార్డు అని అన్నారు. గోదావరి జిల్లాల్లోనూ లక్ష టన్నులకు పైగా ధాన్యం కొనుగోలు చేశామన్నారు. క్షేత్రస్థాయిలో అధికారులు రేయింబవళ్లు కష్టపడుతుంటే, వారి మనోధైర్యం దెబ్బతినేలా కొందరు విమర్శలు చేయడం తగదన్నారు. గత ప్రభుత్వం 2022-23లో 3,33,155 మెట్రిక్ టన్నుల ధాన్యం కొని రూ. 679.79 కోట్లు చెల్లిస్తే, తమ ప్రభుత్వం ఇప్పటికే అంతకు రెట్టింపు స్థాయిలో కొనుగోళ్లు జరిపిందని పోల్చి చెప్పారు. రవాణా వ్యవస్థను కూడా పటిష్టం చేశామన్నారు. గత ప్రభుత్వ హయాంలో 2023-24లో కేవలం 455 లారీలు నమోదు కాగా, తమ ప్రభుత్వంలో ఇప్పుడు 2,715 లారీలు నమోదు చేసుకున్నాయని వివరించారు. కృష్ణా, పశ్చిమ గోదావరి, ఏలూరు జిల్లాల్లో రవాణా వాహనాల బకాయిలు రూ. 9 కోట్లు చెల్లించామని తెలిపారు. రైతు సేవా కేంద్రాల్లో 7.53 కోట్ల గోనె సంచులను అందుబాటులో ఉంచామని, ముఖ్యమంత్రి చంద్రబాబు సూచనలతో అదనంగా మరో లక్ష సంచులను సిద్ధం చేశామని చెప్పారు. వాతావరణ మార్పుల దృష్ట్యా రైతుల ఆందోళనను గమనించి మూడు నెలల్లో జరగాల్సిన ప్రక్రియను ముందే ప్రారంభించామన్నారు. వాతావరణ శాఖ సూచనల ప్రకారం 30వ తేదీ తర్వాత కృష్ణా, పశ్చిమ గోదావరి, ఏలూరు, బాపట్ల, గుంటూరు జిల్లాల్లో వర్ష సూచన ఉన్నందున, ఆయా ప్రాంతాల్లో ఒకటో తేదీ నుంచి ఐసోలేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వర్షాల నుంచి పంటను కాపాడేందుకు కౌలు రైతులకు టార్పాలిన్ పట్టాలు సిద్ధంగా ఉంచామన్నారు. దళారులు మాయమాటలు చెప్పి తక్కువ ధరకు ధాన్యం కొనే ప్రయత్నం చేస్తారని, ప్రభుత్వం 75 కిలోల బస్తాకు రూ. 1792 మద్దతు ధర చెల్లిస్తోందని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ-క్రాప్‌లో నమోదైన ప్రతి గింజనూ కొనుగోలు చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని నాదెండ్ల మనోహర్ హామీ ఇచ్చారు.

# టీటీడీ జనరల్ మేనేజర్ సుబ్రహ్మణ్యం అరెస్ట్

**అమరావతి,నవంబర్27(జై భీమ్ న్యూస్):**

తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదంలో కల్తీ నెయ్యి వినియోగం కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఈ కేసును విచారిస్తున్న సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్), తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) కొనుగోలు విభాగం జనరల్ మేనేజర్ (జీఎం) కె. సుబ్రహ్మణ్యంను గురువారం అరెస్ట్ చేసింది. ఈ కేసులో ఇప్పటివరకు కాంట్రాక్టర్లు, వ్యాపారులు అరెస్ట్ కాగా, టీటీడీకి చెందిన ఓ ఉన్నతాధికారిని అదుపులోకి తీసుకోవడం ఇదే తొలిసారి. ఈ అరెస్టుతో కేసులో మొత్తం నిందితుల సంఖ్య 10కి చేరింది. సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు దర్యాప్తు చేపట్టిన సిట్, కల్తీ నెయ్యి సరఫరాలో జీఎం సుబ్రహ్మణ్యం పాత్ర ఉందని గుర్తించింది. కొనుగోలు ప్రక్రియలో అవకతవకలకు పాల్పడటంతో పాటు, నాణ్యత లేని నెయ్యి సరఫరాకు ఆయన సహకరించారని బలమైన ఆరోపణలు ఉన్నాయి. గతంలో నెయ్యి సరఫరా చేసిన కాంట్రాక్టర్లను విచారించగా వెల్లడైన వివరాల ఆధారంగా సుబ్రహ్మణ్యంను అరెస్ట్ చేసినట్లు తెలుస్తోంది. అరెస్టు చేసిన అనంతరం సుబ్రహ్మణ్యంను తిరుపతిలోని రుయా ఆసుపత్రికి తరలించి వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన్ను నెల్లూరులోని ఏసీబీ కోర్టులో హాజరుపరచనున్నట్లు సిట్ అధికారులు తెలిపారు. కోర్టు ఆదేశాల మేరకు ఆయన్ను రిమాండ్‌కు తరలించే అవకాశం ఉంది. భక్తుల మనోభావాలతో ముడిపడి ఉన్న ఈ లడ్డూ ప్రసాదం కల్తీ వ్యవహారంపై ఏపీ హైకోర్టు ఆదేశాలతో మొదలైన దర్యాప్తు, సుప్రీం కోర్టు పర్యవేక్షణలో కొనసాగుతోంది.

# మతం కంటే మానవత్వమే గొప్పది

**మతం ఏదైనా మానవత్వం మర్చిపోకూడదు**
**ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్**
**మంగళగిరిలో మసీద్‌ను ప్రారంభించిన మంత్రి**

**అమరావతి,నవంబర్27(జై భీమ్ న్యూస్):**

మతం ఏదైనా మానవత్వాన్ని ఎన్నడూ మరవకూడదని, కష్టాల్లో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన సేవ అని రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ అన్నారు. యువత భవిష్యత్ అవకాశాలను సద్వినియోగం చేసుకుని, రాష్ట్ర, దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. గురువారం మంగళగిరిలోని ఆర్టీసీ డిపో సమీపంలో ఉన్న పావురాల కాలనీలో నూతనంగా నిర్మించిన 'నూర్ మసీద్' ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మస్జీద్‌ను ప్రారంభించి, ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం మంత్రి లోకేశ్ మాట్లాడుతూ.. "మంగళగిరి ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం నాకు దక్కింది. నాకున్న శక్తి మేరకు సేవ చేస్తున్నాను. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు గారికి రాష్ట్ర ప్రజలకు సేవ చేసే అవకాశం లభించింది. మనతో ఉన్నవారిని పైకి తీసుకురావాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. సమాజంలో ఇంకా పేదరికం ఉంది, దానిని నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని అన్నారు. తన రాజకీయ ప్రస్థానాన్ని గుర్తుచేసుకుంటూ, "2019లో దేవుడు నాకు ఒక కఠినమైన పరీక్ష పెట్టాడు. చాలామంది నన్ను ఎగతాళి చేశారు. కానీ, అదే దేవుడు నాకు శక్తిని, పట్టుదలని ఇచ్చాడు. క్రమశిక్షణతో, అంకితభావంతో పనిచేస్తే విజయం తప్పక వరిస్తుంది. కష్టాలు అందరికీ వస్తాయి, వాటిని ధైర్యంగా ఎదుర్కోవాలి" అని యువతకు స్ఫూర్తినిచ్చారు. కాలం మారిందని, యువత చదువుపై దృష్టి సారించి భవిష్యత్ అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు. 2047 నాటికి దేశాన్ని అగ్రస్థానంలో నిలపాలన్న ప్రధాని నరేంద్ర మోదీ ఆశయానికి అనుగుణంగా అందరూ పనిచేయాలని లోకేశ్ కోరారు. "మెరుగైన సమాజ నిర్మాణం కోసం నైతిక విలువలు చాలా అవసరం. ముఖ్యంగా మహిళలను గౌరవించాలి. మన మధ్య విభేదాలు సృష్టించడానికి కొందరు ప్రయత్నిస్తుంటారు, అలాంటి వాటికి తావివ్వకుండా ప్రశాంతంగా ఉండాలి. ప్రజలు నా పనిని గుర్తించినప్పుడే నాకు కొండంత బలం. అందరికీ అండగా ఉంటూ, కలిసికట్టుగా రాష్ట్రాభివృద్ధికి కృషి చేద్దాం" అని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, టీడీపీ నేత పోతినేని శ్రీనివాసరావు, మసీదు వ్యవస్థాపక అధ్యక్షులు షేక్ మహమ్మద్ అలీ, కమిటీ సభ్యులు, పలువురు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ బస్సులో నాటుబాంబులు

**బస్సులో 1000 నాటుబాంబుల రవాణా**

**విజయనగరం,నవంబర్27(జై భీమ్ న్యూస్):**

అది ప్రయాణికులతో కిటకిటలాడుతూ ఉండే బస్టాండ్. ఒక్కసారిగా భారీ శబ్దం. దట్టమైన పొగలు. కారణం, ఆర్టీసీ బస్సులో వచ్చిన ఓ పార్శిల్‌లో ఏకంగా 1000 నాటుబాంబులు ఉండటమే. అవును, మీరు విన్నది నిజమే. ఇటీవల పార్వతీపురం ఆర్టీసీ కాంప్లెక్స్‌లో జరిగిన నాటుబాంబుల పేలుడు ఘటన, ఆర్టీసీ కార్గో సేవల్లోని భద్రతా వైఫల్యానికి నిదర్శనంగా నిలుస్తోంది. బస్సులో వచ్చిన పార్శిల్‌ను దించే క్రమంలో జరిగిన ఈ పేలుడులో నలుగురు తీవ్రంగా గాయపడ్డారు. అసలు ఆ మూటలో ఏముందో తెలియకుండానే బస్సులో ఎక్కించేశారంటే పరిస్థితి ఎంత దారుణంగా ఉందో అర్థం చేసుకోవచ్చు.ప్రయాణికులను చేరవేయడంతో పాటు, అదనపు ఆదాయం కోసం ఆర్టీసీ 2017లో కార్గో (పార్శిల్) సేవలను ప్రారంభించింది. తక్కువ ధరకే వస్తువులను పంపించే వెసులుబాటు ఉండటంతో దీనికి మంచి ఆదరణ లభించింది. రోజురోజుకూ ఆదాయం రెట్టింపు అవుతోంది. విజయనగరం జోన్ పరిధిలోనే రోజుకు సుమారు 250 వరకు బుకింగ్‌లు జరుగుతున్నాయి. దీని ద్వారా రోజుకు రూ.40 వేల వరకు, నెలకు రూ.12 లక్షల ఆదాయం సమకూరుతోంది. నిత్యం ఈ సేవలను ఆశ్రయించేవారు 40 మంది వరకు రెగ్యులర్ కస్టమర్లు ఉన్నారు. అయితే, ఆదాయంపై పెట్టిన శ్రద్ధ, భద్రతపై పెట్టకపోవడమే ఇప్పుడు కొంప ముంచుతోంది.ప్రస్తుతం ఆర్టీసీ కార్గో బుకింగ్ వ్యవస్థను ప్రైవేటు ఏజెన్సీలకు అప్పగించారు. ఇక్కడే అసలు సమస్య మొదలైంది. బుకింగ్ కౌంటర్లలో స్కానర్ పరికరాలు లేవు. లోపల ఏ వస్తువు ఉందో సాంకేతికంగా గుర్తించే వ్యవస్థ లేదు. పార్శిల్ పైన ఒక పేరు రాసి ఉంటే, లోపల మరో వస్తువు ఉంటోంది. కేవలం బరువును మాత్రమే చూసి, డబ్బులు తీసుకుని రశీదు ఇచ్చేస్తున్నారు. ఇదే అదనుగా అక్రమార్కులు రెచ్చిపోతున్నారు. గంజాయి, గుట్కా, ఇప్పుడు ఏకంగా నాటుబాంబులు వంటి నిషేధిత వస్తువులను దర్జాగా ఆర్టీసీ బస్సుల్లో తరలిస్తున్నారు.ప్రైవేట్ కొరియర్ సర్వీసులతో పోలిస్తే ఆర్టీసీలో ఛార్జీలు చాలా తక్కువ. పైగా ఆర్టీసీ బస్సులు మారుమూల గ్రామాల వరకు వెళ్తాయి. ఇదే అక్రమార్కులకు వరంగా మారింది. ఏజెన్సీ సిబ్బందిలో తెలిసిన వారు ఉంటే చాలు, ఎలాంటి తనిఖీలు లేకుండానే అనుమానాస్పద వస్తువులను పంపించేస్తున్నారు. ప్రైవేటు వ్యక్తులు మూట కట్టి తెచ్చిన వస్తువును యథాతథంగా బస్సు ఎక్కించేస్తున్నారు. అది ప్రయాణికుల పాలిట యమపాశంగా మారుతున్నా పట్టించుకునే నాథుడే లేడు.లక్షల్లో వ్యాపారం జరుగుతున్నా, పర్యవేక్షణ మాత్రం అంతంత మాత్రంగానే ఉంది. కార్గో విభాగానికి మూడు జిల్లాల పరిధిలో (విజయనగరం జోన్) కేవలం ఒక్కరే సూపర్‌వైజర్ ఉన్నారు. డిపోల పరిధిలో డిపో మేనేజర్లు (డీఎంలు) పర్యవేక్షించాల్సి ఉన్నా, పని ఒత్తిడి కారణంగా అది జరగడం లేదు. నిఘా కొరవడటంతో అక్రమార్కులు చెలరేగిపోతున్నారు.ఈ పరిస్థితిపై విజయనగరం డిపో కమర్షియల్ విభాగం అసిస్టెంట్ మేనేజర్ హెచ్. దివ్య స్పందించారు. స్కానర్లు వంటి ప్రత్యేక పరికరాలు కావాలని ఇప్పటికే ఉన్నతాధికారులకు నివేదించామని తెలిపారు. రూ.5 వేలు విలువ దాటిన వస్తువులకు తప్పనిసరిగా బిల్లు అడుగుతున్నామని, ఇకపై అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తలు తీసుకుంటామని వివరణ ఇచ్చారు.ఏది ఏమైనా, పార్వతీపురం ఘటన ఒక హెచ్చరిక మాత్రమే. ఇప్పటికైనా ఆర్టీసీ అధికారులు మేల్కొని, కార్గో కేంద్రాల్లో స్కానర్లు ఏర్పాటు చేసి, కట్టుదిట్టమైన తనిఖీలు చేపట్టకపోతే, సామాన్య ప్రయాణికుల ప్రాణాలు గాలిలో కలిసే ప్రమాదం పొంచి ఉంది.

# నల్లచెరువులో ఆక్రమణలను మేం తొలగించలేదు

**హైదరాబాద్,నవంబర్27(జై భీమ్ న్యూస్):**

కూకట్‌పల్లి నల్లచెరువు వద్ద బుధవారం తాము ఎలాంటి ఆక్రమణలను తొలగించలేదని హైదరాబాద్ మెట్రోపాలిటన్ డెవలప్‌మెంట్ అథారిటీ (హైడ్రా) స్పష్టం చేసింది. చెరువు భూమిని కబ్జా చేసేందుకు కొందరు ప్రయత్నిస్తున్నారని, పేదల గుడిసెలంటూ తప్పుడు ప్రచారం చేస్తూ గందరగోళం సృష్టిస్తున్నారని ఆరోపించింది. హైడ్రా అధికారుల కథనం ప్రకారం... చెరువు పూర్తిస్థాయి నీటిమట్టం (ఎఫ్‌టీఎల్) పరిధిలోకి వచ్చే సర్వే నంబర్ 176లో చెత్త సేకరించేవారు, స్క్రాప్ వ్యాపారులు తాత్కాలిక షెడ్లు వేసుకున్నారు. చెరువు ప్రాంతాన్ని ఖాళీ చేయాలని వారిని కోరగా, రెండు మూడు రోజుల క్రితమే వారు స్వచ్ఛందంగా తమ షెడ్లను తొలగించుకుని వెళ్లిపోయారు. అయితే, ఈ స్థలాన్ని ఆక్రమించుకోవాలని చూస్తున్న కొందరు కబ్జాదారులు.. సర్వే నంబర్ 180 పేరుతో ఇప్పుడు కొత్త వివాదాన్ని తెరపైకి తెచ్చారు. గతంలో ఇక్కడ ఉన్నవారి నుంచి అద్దెలు వసూలు చేసిన వారే, ఇప్పుడు వారిని అడ్డం పెట్టుకుని భూమిని కొట్టేయాలని చూస్తున్నారని హైడ్రా ఆరోపించింది. ఈ వ్యవహారంపై కొందరు హైకోర్టును కూడా ఆశ్రయించి, సర్వే నంబర్ 180 కింద తమకు నష్టపరిహారం కావాలని కోరారు. అయితే, తాము ఖాళీ చేయిస్తున్నది సర్వే నంబర్ 176 అని, చెరువులో చెత్త వేయడం వల్ల నీరు కలుషితమవుతోందని హైడ్రా కోర్టుకు వివరించింది. దీనిపై స్పందించిన న్యాయస్థానం.. సర్వే నంబర్లను సరిచూసి, నోటీసులు ఇచ్చి ఖాళీ చేయించాలని సూచించినట్లు అధికారులు తెలిపారు. అసలైన నివాసితులు వెళ్లిపోయిన తర్వాత, కబ్జాదారులు చేస్తున్న చివరి ప్రయత్నమే ఈ గందరగోళమని హైడ్రా స్పష్టం చేసింది.

# మూడు కొత్త జిల్లాలు..

## ఐదు రెవెన్యూ డివిజన్లు

### నోటిఫికేషన్ జారీ చేసిన ఎపి ప్రభుత్వం

**అమరావతి,నవంబర్27(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో కొత్తగా మూడు జిల్లాలతోపాటు ఐదు రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయాలని చంద్రబాబు సారథ్యంలోని కూటమి ప్రభుత్వం నిర్ణయించిన నేపథ్యంలో అందుకు సంబంధించిన నోటిఫికేషన్లను ప్రభుత్వం గురువారం జారీ చేసింది. రాష్ట్రంలో కొత్తగా మూడు జిల్లాల ఏర్పాటుకు సీఎం చంద్రబాబు మంగళవారం ఆమోదం తెలిపారు. మార్కాపురం, మదనపల్లె, రంపచోడవరం కేంద్రంగా పోలవరం జిల్లా ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. దీంతో రాష్ట్రంలో జిల్లాల సంఖ్య 26 నుంచి 29కి పెరిగింది. కొత్తగా 5 రెవెన్యూ డివిజన్లు, ఒక మండలం ఏర్పాటు చేయాలని సీఎం చంద్రబాబు నిర్ణయం తీసుకున్నారు. జిల్లాల పునర్విభజనపై మంత్రుల కమిటీ ఇచ్చిన నివేదికపై చర్చించిన అనంతరం సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారు. అనకాపల్లి జిల్లాలో నక్కపల్లి, ప్రకాశం జిల్లాలో అద్దంకి, కొత్తగా ఏర్పాటయ్యే మదనపల్లి జిల్లాలో పీలేరు, నంద్యాల జిల్లాలో బనగానపల్లె, శ్రీసత్యసాయి జిల్లాలో మడకశిర రెవెన్యూ డివిజన్లు ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నారు. కర్నూలు జిల్లా ఆదోని మండలాన్ని విభజించి కొత్తగా పెద్దహరివనం మండలాన్ని ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇక రాష్ట్రంలో ఏర్పాటు కానున్న మూడు జిల్లాలను పరిశీలిస్తే.. రంపచోడవరం నియోజకవర్గంలోని రంపచోడవరం, చింతూరు రెవెన్యూ డివిజన్లతో కొత్తగా పోలవరం జిల్లా ఏర్పాటు కానుంది. రంపచోడవరం రెవెన్యూ డివిజన్లో రంపచోడవరం, దేవీపట్నం, వై రామవరం, గుర్తేడు, అడ్డతీగల, గంగవరం, మారేడుమిల్లి, రాజవొమ్మంగి మండలాలు ఉండనున్నాయి. ఇక చింతూరు డివిజన్లో యెటపాక, చింతూరు, కూనవరం, వరరామచంద్రాపురం మండలాలను చేర్చారు. ఎర్రగొండుపాలెం, మార్కాపురం, కనిగిరి, గిద్దలూరు నియోజకవర్గాల్లోని మార్కాపురం, కనిగిరి రెవెన్యూ డివిజన్లతో కొత్త జిల్లాగా మార్కాపురం ఏర్పాటు కానుంది. ఈ రెవెన్యూ డివిజన్లోని యర్రగొండుపాలెం, పుల్లల చెరువు, త్రిపురాంతకం, దోర్నాల, పెద్దారవీడు తుర్లుపాడు, మార్కాపురం, పొదిలి, కొనకనమిట్ల మండలాలు, అలాగే కనిగిరి డివిజన్లోని హనుమంతునిపాడు, వెలిగండ్ల, కనిగిరి, పెదచెర్లోపల్లి, చంద్రశేఖరపురం, పామూరు, గిద్దలూరు, బేస్తవారిపేట, రాచర్ల, కొమరోలు, కంభం, అర్ధవీడు మండలాలు కొత్తజిల్లాలో ఉండనున్నాయి. అలాగే ఇతర జిల్లాలు, మండలాలు ఏర్పాటు చేయనున్నారు.

# ఇమ్రాన్ ఖాన్ పూర్తి ఆరోగ్యంతో ఉన్నారు

### రావల్పిండి జైలు అధికారుల వెల్లడి

**రావల్పిండి,నవంబర్ 27(జై భీమ్ న్యూస్):**

పాకిస్థాన్ మాజీ ప్రధాని, పీటీఐ పార్టీ వ్యవస్థాపకుడు ఇమ్రాన్ ఖాన్ జైల్లో మరణించారంటూ సోషల్ మీడియాలో వ్యాపించిన వదంతులపై రావల్పిండిలోని అడియాలా జైలు అధికారులు స్పందించారు. ఆ వార్తల్లో ఎలాంటి నిజం లేదని, ఇమ్రాన్ ఖాన్ పూర్తి ఆరోగ్యంగా ఉన్నారని గురువారం స్పష్టం చేశారు. ఆయన్ను జైలు నుంచి ఎక్కడికీ తరలించలేదని, ప్రస్తుతం తమ వద్దే ఉన్నారని తెలిపారు. జైలు అధికారులు విడుదల చేసిన ప్రకటనలో, "ఇమ్రాన్ ఖాన్‌ను అడియాలా జైలు నుంచి తరలించారనే కథనాల్లో వాస్తవం లేదు. ఆయన సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారు, అవసరమైన పూర్తి వైద్య సంరక్షణ అందిస్తున్నాం" అని పేర్కొన్నారు. ఆయన ఆరోగ్యంపై వస్తున్న పుకార్లను నిరాధారమైనవని కొట్టిపారేశారు. ఈ వదంతులపై ఇమ్రాన్ ఖాన్ పార్టీ పాకిస్థాన్ తెహ్రీక్-ఎ-ఇన్సాఫ్ (పీటీఐ) తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ప్రభుత్వం వెంటనే ఈ విషయంపై స్పష్టత ఇవ్వాలని, ఇమ్రాన్‌తో ఆయన కుటుంబ సభ్యుల భేటీని తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేసింది. గత కొన్ని వారాలుగా ఇమ్రాన్ సోదరీమణులను ఆయన్ను కలిసేందుకు అనుమతించకపోవడంతో అనుమానాలు మరింత బలపడుతున్నాయి. తమ సోదరుడిని కలిసేందుకు అనుమతించకపోవడంతో ఇమ్రాన్ సోదరీమణులు అలీమా ఖాన్, నూరీన్ ఖాన్, ఉజ్మా ఖాన్ మంగళవారం అడియాలా జైలు బయట గంటల తరబడి నిరసన చేపట్టారు. "లోపల ఏం జరుగుతోందో ఎవరికి తెలుసు? బహుశా ఇమ్రాన్‌ను వేరే చోటుకు తరలించి ఉండవచ్చు. అందుకే మమ్మల్ని కలవనివ్వడం లేదు" అని అలీమా ఖాన్ అనుమానం వ్యక్తం చేశారు. దేశంలో అరాచక పాలన నడుస్తోందని ఆమె విమర్శించారు. 2022లో అవిశ్వాస తీర్మానంతో అధికారం కోల్పోయిన ఇమ్రాన్ ఖాన్, అవినీతి, ఉగ్రవాదం వంటి పలు కేసుల్లో 2023 ఆగస్టు నుంచి జైలు శిక్ష అనుభవిస్తున్న విషయం తెలిసిందే.

# మహబూబ్ పట్నం పంచాయతీ ఎన్నికపై స్టే

**మహబూబాబాద్,నవంబర్27(జై భీమ్ న్యూస్):**

మహబూబాబాద్ జిల్లా మహబూబ్ పట్నం గ్రామ పంచాయతీ ఎన్నికలపై తెలంగాణ హైకోర్టు స్టే విధించింది. ఆరుగురు ఓటర్లు ఉన్న ఎస్టీలకు ఒక సర్పంచ్, మూడు వార్డు స్థానాలు ఎలా రిజర్వ్ చేశారంటూ హైకోర్టు.. ప్రభుత్వాన్ని ప్రశ్నించింది. మహబూబ్ పట్నంలో మూడు ఎస్టీ కుటుంబాలకు చెందిన ఏడుగురు ఓటర్లు ఉన్నారు. వీరికి సర్పంచ్‌తో పాటు మూడు వార్డులు కూడా కేటాయించారు. ఈ రిజర్వేషన్లు మార్చాలని గ్రామానికి చెందిన యాకూబ్, శ్రీకాంతాచారి, లింగయ్య, విజయ్, వెంకటమల్లు, పోలు నాగయ్య తదితరులు బుధవారం హైకోర్టును ఆశ్రయించారు. గతంలో మహమూద్‌పట్నం గ్రామ పంచాయతీ నుంచి తండాలను వేరు చేసి కొత్త పంచాయితీలు ఏర్పాటు చేశారని, దీంతో ఆ గ్రామంలో 576 ఓట్లు ఉన్నట్లు పిటిషనర్లు కోర్టుకు తెలిపారు. 199 మంది ఎస్సీలు, 358 మంది బీసీలు, 13 మంది ఓసీలు, ఏడుగురు ఎస్టీలు ఓటు హక్కును కలిగి ఉన్నారని చెప్పారు. అయితే 2011 జనాభా లెక్కల ప్రకారం రిజర్వేషన్లు కల్పించడంతో సర్పంచ్ స్థానంతో పాటు 3 వార్డులు దక్కాయి. దీనిపై హైకోర్టును ఆశ్రయించడంతో ఎన్నికలను రద్దు చేస్తూ కోర్టు తీర్పు ఇచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా వరంగల్ జిల్లా రాయపర్తి మండలంలోని కిష్టాపురం గ్రామ సర్పంచ్‌గా కొండం రంగారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు గ్రామస్తులు తెలిపారు. గ్రామ సర్పంచ్‌తో పాటు 8 మంది వార్డ్ మెంబర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొండం రంగారెడ్డి బ్రదర్స్ గ్రామానికి అనేక సేవా కార్యక్రమాలు చేశారు. దీంతో ఆ గ్రామస్తులంతా ఏకమై పార్టీలకతీతంగా సర్పంచ్‌గా రంగారెడ్డిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# గ్లోబల్ సమ్మిట్‌పై సీఎం రేవంత్ సమీక్ష

**పాలసీ డాక్యుమెంట్‌పై భేటీలో చర్చ**



**హైదరాబాద్,నవంబర్27(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025పై రోజూ వరుస సమీక్షలు చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డి గురువారం పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. కమాండ్ కంట్రోల్ రూమ్‌లో రోజుకో అంశంపై చర్చిస్తున్నారు. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్‌పై ఈ భేటీలో చర్చించారు. పాలసీ డాక్యుమెంట్‌పై సీఎం రేవంత్ అధికారులకు దిశా నిర్దేశం చేశారు. రాష్ట్ర అభివృద్ధిని ప్రతిబింబించేలా.. తెలంగాణ రైజింగ్-2047 పాలసీ డాక్యుమెంట్ ఉండాలని సూచించారు. 2034 నాటికి ట్రిలియన్, 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా తెలంగాణను తీర్చిదిద్దేలా స్పష్టమైన రోడ్ మ్యాప్ పాలసీలో ఉండాలని స్పష్టం చేశారు. తెలంగాణ ఆర్థికాభివృద్ధిని మూడు రీజియన్లుగా విభజించి అభివృద్ధి చేయాలని పేర్కొన్నారు. తెలంగాణ పాలసీ, భవిష్యత్ ప్రణాళికలు వివరించేలా పాలసీ డాక్యుమెంట్ ఉండాలని అధికారులకు సూచించారు. కాగా డిసెంబర్ 8,9 తేదీల్లో ఈ తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ జరగనున్న విషయం తెలిసిందే. ఈ ప్రారంభోత్సవానికి ప్రధాని నరేంద్ర మోదీని ఆహ్వానించనున్నట్లు సీఎం రేవంత్ ఇప్పటికే వెల్లడించారు. కేంద్ర మంత్రులతో పాటు సమ్మిట్‌కు ఆహ్వానించాల్సిన దేశ, విదేశాలకు చెందిన వ్యాపారవేత్తలు, ప్రముఖుల జాబితా ముందుగానే సిద్ధం చేసుకోవాలని అధికారులకు సీఎం సూచించారు.

# సిగాచీ ఫార్మా పేలుడు ఘటన చిన్నదా?

**54 మంది చనిపోయిన ఘటన చిన్నదేమీ కాదు**
**పోలీసులపై తెలంగాణ హైకోర్టు ఆగ్రహం**
**నిందితులను గుర్తించకపోవడంపై తీవ్ర అసంతృప్తి**
**డిసెంబర్ 9కి వాయిదా వేసిన ధర్మాసనం**

**హైదరాబాద్,నవంబర్27(జై భీమ్ న్యూస్):**

సిగాచీ ఫార్మా పరిశ్రమలో 54 మంది కార్మికుల ప్రాణాలను బలిగొన్న పేలుడు ఘటనలో పోలీసు దర్యాప్తు తీరును తెలంగాణ హైకోర్టు తీవ్రంగా తప్పుపట్టింది. ఇంత పెద్ద దుర్ఘటన జరిగి నెలలు గడుస్తున్నా దర్యాప్తు పూర్తి కాకపోవడంపై ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అపరేష్ కుమార్ సింగ్ నేతృత్వంలోని ధర్మాసనం తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఇది సాధారణ ప్రమాదం కాదని, ఇంతటి ఘోరంపై దర్యాప్తు ఇంకా కొనసాగుతోందని చెప్పడం దారుణమని వ్యాఖ్యానించింది. ఈ ఘటనపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్)పై గురువారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా పోలీసుల వైఖరిపై ధర్మాసనం ప్రశ్నల వర్షం కురిపించింది. "ఇప్పటికే 237 మంది సాక్షులను విచారించినా పురోగతి ఏది? పేలుడుకు బాధ్యులైన వారిని ఇప్పటివరకు ఎందుకు గుర్తించలేదు?" అని నిలదీసింది. ఇంతటి తీవ్రమైన ఘటనకు ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయకపోగా, కేవలం డీఎస్పీ స్థాయి అధికారితో దర్యాప్తు చేయించడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. కేసు దర్యాప్తు పురోగతిపై పూర్తిస్థాయి నివేదికను వెంటనే సమర్పించాలని అసిస్టెంట్ సొలిసిటర్ జనరల్‌ను హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణకు దర్యాప్తు అధికారి తప్పనిసరిగా హాజరుకావాలని స్పష్టం చేసింది. దర్యాప్తులో పారదర్శకత లోపించరాదని, వేగంగా పూర్తి చేసి బాధితుల కుటుంబాలకు న్యాయం చేయాలని సూచించింది. అనంతరం, తదుపరి విచారణను డిసెంబర్ 9కి వాయిదా వేసింది.

# మరో గ్రామం ఏకగ్రీవం

**ఆదిలాబాద్ జిల్లా తేజాపూర్ ఏకగ్రీవానికి అంగీకారం**

**ఆదిలాబాద్,నవంబర్27(జై భీమ్ న్యూస్):**

తెలంగాణ పల్లెల్లో ప్రజాస్వామ్య ఎన్నికల సందడి మొదలైంది. గ్రామ పంచాయతీ ఎన్నికల పక్రియ అధికారికంగా ప్రారంభం కావడంతో రాష్ట్రం మొత్తం ఎన్నికల వాతావరణం లోకి ప్రవేశించింది. దీనితో సర్పంచ్, వార్డు సభ్యుల నామినేషన్ల స్వీకరణ పక్రియ ప్రారంభమయ్యింది. నామినేషన్ రోజు మరో సర్పంచ్ ఏకగ్రీవమయ్యారు. ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలంలోని తేజపూర్ గ్రామపంచాయతీ సర్పంచ్ స్థానం ఏకగ్రీవమైంది. సర్పంచ్‌తో పాటు వార్డు సభ్యులను సైతం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. తేజపూర్ గ్రామపంచాయతీకి పరిధిలోని సాలెగుడా, డోబ్బిగూడ , తేజపూర్ గ్రామ పటేల్‌ల ఆధ్వర్యంలో సమావేశమై స్వచ్ఛందంగా ఎన్నికలు నిర్వహించకుండా కోవా రాజేశ్వర్‌ను సర్పంచ్‌గా మరో 8 మంది వార్డు సభ్యులను ఎన్నుకున్నారు.మరోవైపు.. రాజన్న సిరిసిల్ల జిల్లాలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన రోజునే తొలి ఏకగ్రీవ ఎన్నిక నమోదు అయింది. రుద్రంగి మండలంలోని రూపులా తండాలో సర్పంచ్ పదవికి జవహర్ లాల్ నాయక్‌ను గ్రామస్తులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడంతో అక్కడ ఆహ్లాదకర వాతావరణం నెలకొంది. ఎన్నికల పక్రియ ప్రారంభమైన వెంటనే ఏకగ్రీవ నిర్ణయానికి గ్రామ పెద్దలు, యువత, మహిళలు కలిసి మద్దతు తెలపడంతో పోటీ అవసరమే లేకుండా పోయింది. జవహర్ లాల్ నాయక్ ఏకగ్రీవంగా ఎంపికైన వెంటనే తండా అంతటా టపాసులు కాల్చి వేడుకలు జరుపుకున్నారు.

# ప్రశాంతంగా పంచాయితీ ఎన్నికల నిర్వహణ

**పోలీస్ అధికారులకు దిశా నిర్దేశం**
**పోలీస్ అధికారులతో డిజిపి వీడియో కాన్ఫరెన్స్**

**హైదరాబాద్,నవంబర్27(జై భీమ్ న్యూస్):**

రాష్ట్రంలో జరగబోయే పంచాయతీ ఎన్నికలను ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అన్ని స్థాయిల పోలీస్ అధికారులు కృషి చేయాలని రాష్ట్ర డిజిపి బి. శివధర్ రెడ్డి ఆదేశించారు. ఎన్నికల నిర్వహణపై రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పోలీస్ అధికారులతో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. హైదరాబాద్ కమిషనరేట్ మినహా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలు మొదలుకొని స్టేషన్ హౌస్ ఆఫీసర్ల స్థాయి వరకు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్లు, జిల్లాల ఎస్పీలు గ్రామీణ ప్రాంతాల్లో జరిగే పంచాయతీ ఎన్నికలు సజావుగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా జరిగేలా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఎన్నికలను నిస్పాక్షికంగా నిర్వహించేందుకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా నడుచుకోవాలని సూచించారు. నిబంధనల ప్రకారం ఎన్నికలు నిర్వహించాలని,ఆరోపణలకు ఆస్కారం ఇవ్వకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. వీడియో కాన్ఫరెన్స్‌లో శాంతి భద్రతల అదనపు డీజీపీ మహేష్ ఎం భగవత్, మల్టీ జోన్ 2 అడిషనల్ డీజీపీ డీఎస్ చౌహాన్, మల్టి జోన్- 1 ఐజీపీ ఎస్. చంద్రశేఖర్ రెడ్డి, ఏఐజీ రమణ కుమార్, లీగల్ అడ్వయిజర్ ఇ రాములు, తదితరులు పాల్గొన్నారు.

# పవన్ కల్యాణ్‌వి తెలివితక్కువ మాటలు

### పవన్ వ్యాఖ్యలపై జగదీశ్ రెడ్డి విమర్శలు

**హైదరాబాద్,నవంబర్27(జై భీమ్ న్యూస్):**


ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ చేసిన 'దిష్టి' వ్యాఖ్యలు తెలుగు రాష్ట్రాల మధ్య రాజకీయ దుమారం రేపుతున్నాయి. కోనసీమ పచ్చదనానికి తెలంగాణ నేతల దిష్టి తగిలిందన్న పవన్ వ్యాఖ్యలపై తెలంగాణ మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. పవన్‌వి తెలివితక్కువ మాటలని, మెదడుకు పనిచెప్పకుండా మాట్లాడటం విడ్డూరంగా ఉందని ఆయన ఎద్దేవా చేశారు. "మా దిష్టి వాళ్లకు తగలడం కాదు, ఇన్నేళ్లుగా వాళ్ల దిష్టే మా తెలంగాణకు, హైదరాబాద్‌కు తగిలింది" అని జగదీశ్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. ప్రతిరోజూ వందలాది మంది ఏపీ నుంచే హైదరాబాద్‌కు వస్తున్నారని, అలాంటప్పుడు తమ దిష్టి ఎలా తగులుతుందని ఆయన ప్రశ్నించారు. ఒకవేళ దిష్టి తగులుతుందని అంత భయంగా ఉంటే, ఓ దిష్టిబొమ్మ పెట్టుకోవాలని, దాన్ని తామేమీ ఆపలేదని వ్యంగ్యంగా అన్నారు. "ఇంత తెలివిలేని వాళ్లు కూడా ఉప ముఖ్యమంత్రులు అవుతున్నారంటే ఆశ్చర్యంగా ఉంది" అంటూ జగదీశ్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. బుధవారం కోనసీమ జిల్లా రాజోలులో 'పల్లె పండుగ 2.0' కార్యక్రమంలో పవన్ కల్యాణ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "పచ్చని కోనసీమకు తెలంగాణ నాయకుల దిష్టి తగిలింది. ఇక్కడి కొబ్బరి చెట్ల పచ్చదనాన్ని చూసే బహుశా వారికి ప్రత్యేక రాష్ట్రం ఆలోచన వచ్చిందేమో" అని వ్యాఖ్యానించారు. నరుడి దిష్టికి రాయి కూడా పగిలిపోతుందని ఆయన పేర్కొన్నారు. పవన్ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో తీవ్ర చర్చనీయాంశం కాగా, జగదీశ్ రెడ్డి తాజా ప్రతిస్పందనతో రాజకీయ వేడి మరింత పెరిగింది. ఈ మాటల యుద్ధం రెండు రాష్ట్రాల మధ్య ఎలాంటి పరిణామాలకు దారితీస్తుందోనని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

# పార్లమెంట్ సమావేశాలపై టిడిపి వ్యూహం

**పార్టీ ముఖ్యులతో సిఎం చంద్రబాబు సమీక్ష**

**అమరావతి,నవంబర్27(జై భీమ్ న్యూస్):**

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు మరి కొద్ది రోజుల్లో ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ సమావేశమైంది. గురువారం రాజధాని అమరావతిలోని ఉండవల్లి సీఎం క్యాంపు కార్యాలయంలో పార్టీ ఎంపీలు, ముఖ్యనేతలతో సీఎం చంద్రబాబు భేటీ అయ్యారు. పార్లమెంట్ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహం, కేంద్రం నుంచి రావాల్సిన ప్రయోజనాల సాధనకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సందర్భంగా చర్చించారు. మరోవైపు ఏపీలో కూటమి ప్రభుత్వ పాలన సాగుతోంది. దీంతో ఏపీలో అభివృద్ధికి కేంద్రం తన వంతు సహాయ సహకారాలు అందిస్తుంది. పార్లమెంట్ శీతాకాల సమావేశాలు డిసెంబర్ 1వ తేదీ నుంచి ప్రారంభమవుతాయి. ఇవి డిసెంబర్ 19వ తేదీతో ముగుస్తాయి. 2014లో ప్రధాన మంత్రిగా నరేంద్ర మోదీ తొలిసారి బాధ్యతలు చేపట్టారు. ఆయన అధికారం చేపట్టిన తర్వాత జరుగుతున్న శీతాకాల సమావేశాల్లో ఇది అత్యంత తక్కువ కాలం. అంటే కేవలం 19 రోజులు మాత్రమే ఈ సమావేశాలు జరగనున్నాయి.



# వివాదాలు ఎదురవుతాయని ఏ రోజూ ఊహించలేదు

**కుటుంబ వివాదంపై స్పందించిన మంచు లక్ష్మి**

తన కుటుంబంలో ఇలాంటి వివాదాలు ఎదురవుతాయని ఏ రోజూ ఊహించలేదని నటి మంచు లక్ష్మి స్పష్టం చేశారు. సినిమా ప్రచారాల కోసం ఇచ్చే ఇంటర్వ్యూలకు తప్ప, ప్రత్యేకంగా వ్యక్తిగత చర్చల కోసం మాట్లాడటానికి పెద్దగా ఆసక్తి చూపబోనని తెలిపారు. ఇటీవల ఒక పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న ఆమె, తల్లి–సోదరి–కుమార్తెగా తన పాత్రల గురించి మాట్లాడుతూ, తల్లిగా మాత్రం తనను తాను 10కి 10 మార్కులు వేసుకుంటానని చెప్పింది. మంచు కుటుంబంలో జరిగిన విభేదాలపై కూడా ఆమె స్పందించారు. 'దేవుడు ప్రత్యక్షమై ఒక వరం కోరుకోమంటే... మా కుటుంబం మళ్లీ మునుపటిలాగే ఒక్కటిగా మారాలని మాత్రమే అడుగుతానని అన్నారు. ప్రతి కుటుంబంలోనూ గొడవలు ఉండటం సహజమే అయినా, ఎంత విభేదాలు వచ్చినా చివరకు అందరూ కలిసే ఉండాలనే భావన మనసులో నిలిచి ఉండాలని ఆమె పేర్కొన్నారు. భారతీయ కుటుంబాల్లో మాత్రం కొన్ని సందర్భాల్లో కలహాలు జీవితాంతం విరిగిపోనివ్వాలని భావించే ధోరణి కనిపిస్తుందని, అది సరికాదని వ్యాఖ్యానించారు. 'చివరికి మనకుండేది రక్తసంబంధీకులే. కుటుంబాన్ని కలిసి ఉంచేందుకు అవసరమైన పోరాటం చేయాలిబీ దూరం పెంచుకోవడం మాత్రం ఎప్పుడూ సరైంది కాదని తెలిపారు. 'నేను ముంబయిలో ఉన్నాను. ఇక్కడి పరిస్థితులు తెలిసినా బాధపడలేదని కొందరు వార్తల్లో రాశారు. కానీ నేను పొందిన బాధను నాకు మాత్రమే తెలుసనని మంచు లక్ష్మి చెప్పారు. వివాదాలపై తాను మాట్లాడకపోవడంతో, కొందరు తమకు నచ్చినట్లుగా ఊహాగానాలు సృష్టించారని చెప్పారు. అది నా వ్యక్తిగత విషయం. ఇలాంటి సమస్యలు వస్తాయని నేను ఊహించలేదు. వాటిని చూసి షాక్ అయ్యాను. నా కుటుంబం గురించి నేను అనుకున్నది, ఆ పరిస్థితుల్లో నాకు కలిగిన బాధ బయటివాళ్లకు చెప్పాల్సిన అవసరం లేదని భావించానని ఆమె వ్యాఖ్యానించారు.

# ఎల్లమ్మ సినిమా చేయడం లేదు



సౌత్ ఇండియన్ స్టార్ నటి కీర్తి సురేష్ చాలాకాలం తర్వాత మళ్లీ తెలుగు ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఆమె చివరిగా నటించిన పెద్ద తెలుగు సినిమా మెగాస్టార్ చిరంజీవితో చేసిన 'భోళా శంకర్'. ఆ తర్వాత 2025లో సుహాస్‌తో చేసిన ఉప్పు కప్పురంబు విడుదలైనప్పటికీ, ఆ చిత్రం వచ్చిన సంగతే చాలా మందికి తెలియకుండా పోయింది. అవకాశాలు తగ్గాయా? లేక ఆమెకే ఆసక్తి తగ్గిందా? అనేది స్పష్టంగా తెలియకపోయినా, కీర్తి సురేష్ కొంతకాలంగా తెలుగు సినిమాల్లో కనిపించలేదు. దాదాపు విరామం తర్వాత కీర్తి సురేష్ నటిస్తున్న తాజా చిత్రం 'రివాల్వర్ రీటా'. దర్శకుడు చంద్రు రూపొందించిన ఈ లేడీ ఓరియెంటెడ్ మూవీ తెలుగులో కూడా విడుదల కానుంది. డైరెక్ట్ తెలుగు సినిమాతో కాకుండా, డబ్బింగ్ వెర్షన్‌తో తెలుగువారిని ఆకట్టుకోవడానికి కీర్తి సిద్ధమవుతోంది. తాజాగా రివాల్వర్ రీటా ప్రమోషన్ కోసం తెలుగులో ప్రెస్ మీట్ నిర్వహించారు మేకర్స్. ఈ సందర్భంలో సినిమా వివరాలతో పాటు రాబోయే ప్రాజెక్టుల గురించి కూడా కీర్తి సురేష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఒక రిపోర్టర్ చాలా కాలంగా ప్రచారంలో ఉన్న 'ఎల్లమ్మ' సినిమా గురించి ప్రశ్నించాడు. 'ఎల్లమ్మ సినిమాలో హీరోయిన్‌గా మీరు నటిస్తున్నారనే వార్తలు వస్తున్నాయి. ఆ విషయం నిజమేనా? అని అడిగాడు. దీనికి కీర్తి స్పష్టంగా స్పందిస్తూ లేదు... నేను 'ఎల్లమ్మ' సినిమా చేయడం లేదని స్పష్టం చేసింది. 'ఎల్లమ్మ' చిత్రానికి కేవలం హీరోయిన్ ఎంపికలోనే కాదు, హీరో విషయంలో కూడా ఇప్పటివరకు స్పష్టత రాలేదు. నాని, శర్వానంద్, నితిన్, బెల్లంకొండ శ్రీనివాస్ వంటి పలువురు నటుల పేర్లు వినిపించగా, తాజాగా సంగీత దర్శకుడు దేవి శ్రీ ప్రసాద్ పేరు కూడా చర్చలోకి వచ్చింది. అయినప్పటికీ, ఈ ప్రాజెక్ట్‌లో నిజంగా ఎవరు హీరోగా నటిస్తారు, ఎవరు హీరోయిన్‌గా ఉంటారు అన్నది ఇంకా తెలియరాలేదు. హీరోయిన్‌గా కీర్తి సురేష్ లేదన్న సంగతి మాత్రం స్పష్టమైంది. ఇక ఈ సినిమా ఎప్పుడు మొదలవుతుంది? నటీనటుల అధికారిక జాబితా ఎప్పుడెప్పుడు బయటకు వస్తుంది? అనేదానిపై మేకర్స్ నుంచి ప్రకటన వచ్చే వరకు వేచి చూడాల్సిందే.




# ట్రోలర్స్‌కు ఇచ్చిపడేసింది

సెలబ్రెటీల లైఫ్ లో సోషల్ మీడియా పెద్ద పాత్ర పోషిస్తుంది. సినిమా సెలబ్రెటీలకు సోషల్ మీడియాలో ఎంత క్రేజ్ ఉంటుందో.. దాని వల్ల నష్టం కూడా అంతే ఉంటుంది. సోషల్ మీడియా ద్వారా చాలా మంది సెలబ్రెటీలు, ముఖ్యంగా హీరోయిన్స్ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అంతే కాదు హీరోయిన్స్ చాలా మంది లేనిపోని వివాదాల్లో ఇరుక్కుంటూ ఉంటారు. దాంతో సోషల్ మీడియాలో నెటిజన్స్ ఓ రేంజ్‌లో ట్రోల్స్ చేస్తూ ఉంటారు. వివాదాస్పద కామెంట్స్ చేసో లేక, వింత డ్రస్సుల వల్లో ఎదో ఒకరకంగా ట్రోల్స్ కు గురవుతూ ఉంటారు. కొంతమంది హీరోయిన్స్ తమ డ్రస్సింగ్ కారణంగా ట్రోల్స్ బారిన పడుతూ ఉంటారు. మరికొంతమంది సర్జరీల విషయంలో ట్రోల్ చేస్తుంటారు తాజాగా ఓ హీరోయిన్ ను సోషల్ మీడియాలో దారుణంగా ట్రోల్ చేశారు. సర్జరీల విషయంలో హీరోయిన్ పై ట్రోల్స్.. దానికి ఆ స్టార్ హీరోయిన్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చింది. అందాల భామ శ్రుతీహాసన్ ఆచితూచి సినిమాలు చేస్తుంది. రీసెంట్ డేస్ లో వరుసగా పాన్ ఇండియా సినిమాల్లో నటిస్తూ హిట్స్ అందుకుంటుంది ఈ ముద్దుగుమ్మ. కెరీర్ బిగినింగ్‌లో సక్సెస్ కోసం ఎంతగానో ఎదురుచూసిన శ్రుతిహాసన్ ఆ తర్వాత వరుసగా విజయాలను అందుకుంది. తక్కువ సమయంలోనే ఈ బ్యూటీ స్టార్ హీరోయిన్‌గా మారిపోయింది. స్టార్ హీరోల సినిమాల్లో ఛాన్స్‌కు అందుకుంటూ దూసుకుపోతుంది. తెలుగు తమిళ్ సినిమాల్లో హీరోయిన్‌గా రాణిస్తుంది శ్రుతిహాసన్.శ్రుతిహాసన్ అందం పై ట్రోల్స్ వినిపిస్తూ ఉంటాయి. ఆమె అందం కోసం సర్జరీ చేయించుకుందని.. అందుకే ఆమె ఇంత అందంగా ఉందని పలువురు ఆమె పై ట్రోల్స్ చేస్తున్నారు. తాజాగా ఆ ట్రోల్స్ పై స్పందించింది శ్రుతి.. రైనో ప్లాస్టి అనే సర్జరీ గురించి, అలాగే లిప్ ఫిల్లర్స్ గురించి మాట్లాడింది. ఇది నా శరీరం, నా ఇష్టం అలానే నాకు నచ్చిన నిర్ణయం నేను తీసుకుంటాను అని చెప్పుకొచ్చింది శృతిహాసన్.అలాగే రైనో ప్లాస్టి అనేది ముక్కుకు చేసే సర్జరీ.. అంది అందం కోసమే కాదు అంతకు ముందు నా ముక్కుకు గాయం అయ్యింది అనికోసమే సర్జరీ చేయించుకున్నా అని తెలిపింది శ్రుతి.